ప్రజాశక్తి

గురువారం 22 జూన్ 2023 12 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సమస్యల పరిష్కారంపై

ప్రజలకు భరోసా ఇవ్వండి

- గ్రామాల్లో తిరగాలని ఎమ్మెల్యేలకు సిఎం ఆదేశం
- సురక్ష పథకంపై అవగాహన పెంచాలని సూచన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌ఛార్జిలు గ్రామాల్లో తిరిగి ప్రజా సమస్యల పరిష్కారం కోసం భరోసా ఇవ్వాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. బుధవారం నాడు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులతో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ భేటీలో గడపగడపకూ కార్యక్రమంపై చర్చ లేదు. ఇతర అంశాలేవీ రాలేదు. కేవలం సురక్ష పథకం పైనే వర్క్‌షాపు నిర్వహించారని పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. సురక్ష పథకం ద్వారా సుమారు 11 రకాల సమస్యలను గుర్తించారు. అవన్నీ సర్టిఫికెట్ల రూపంలోనే ప్రజలకు అందేవిగా ఉన్నాయి. వివిధ రకాల సర్టిఫికెట్లు రాకుంటే వాటిని వారం రోజుల్లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సిఎం జగన్ సూచించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ షెడ్యూల్ ఖరారు చేశారు. ముందుగా సురక్ష పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ▶ 2లో

రథయాత్ర సందర్భంగా నాయకులను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

చైతన్య రథయాత్ర ప్రారంభం

12లో ▶

అడవులదీవి కేసులో

తెనాలి కోర్టు సంచలన తీర్పు

యువతి ఆత్మహత్య, ప్రియుడి హత్య కేసులో 13 మందికి జీవిత ఖైదు

11లో ▶



బ్యాంకింగ్ రంగంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ బి మస్తాన్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు యస్‌వి నారాయణ రెడ్డి, యేసు రాజా నాయక్, కె కిరణ్ కుమార్, గురుబ్రహ్మం, బ్యాంకింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో కంటి పరీక్షలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ భాస్కర్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించారు. వారిని ప్రత్యేక వాహనంలో గుంటూరుకు చెందిన శంకర్ నేత్రాలయ వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న రవికుమార్

విలేకరి రవికుమార్‌కు 'బొమ్మారెడ్డి' అవార్డు

ప్రజాశక్తి-కొండపి

ప్రజాశక్తి దినపత్రిక శింగరాయ కొండ విలేకరి పడిదపు రవికుమార్ బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు. ప్రజాశక్తి దినపత్రికలో విలేకరులు రాసిన ఉత్తమ కథనాలలో రాష్ట్రస్థాయి ప్రత్యేక కమిటీ ఎంపిక చేసిన అత్యుత్తమ కథనానికి బొమ్మారెడ్డి అవార్డు అందజేస్తారు. బొమ్మారెడ్డి అవార్డుకు శింగరాయకొండ విలేకరి ఎంపికయ్యారు. పుట్టపర్తిలో మంగళ వారం ఏర్పాటు చేసిన సభలో సుప్రీంకోర్టు రిటైర్ జడ్జి జస్టిస్ గోపాల్ గౌడ చేతులమీదుగా రవికుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను సత్కరించి.. మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ అచ్యుతరావు, అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్ తెలకపల్లి రవి, ప్రొఫెసర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

అమర్నాథ్ కుటుంబానికి సంఘీభావం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బాపట్ల జిల్లా రాజోలు మండలం, చెరుకుపల్లిలో అమర్నాథ్ గౌడ్‌నీ వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి అతి కిరాతకంగా అమానుషంగా హత్య చేయడాన్ని బీసీ సంక్షేమ సంఘం ఖండించింది. బుధవారం అమర్నాథ్ కుటుంబానికి సంఘీభావంగా ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

DOCUMENTS MISSING

It is to inform you that I, Mrs Jorige Kameswari Rani W/O Late Mr. Jorige Sreenivasa Jagadeesh, Resident of C 301, TVH Park Villa Apartment, Vinayagar Nagar, Thoraipakkam, Chennai 600 096, do hereby request you that on 01-06-2023 while I was travelling from Vijayawada to Kancheepuram via Medarametla Village of Korisapadu Mandal, Bapatla District, State of A.P, at Medarametla Village on the road,thebelow mentioned plot's original Registration documents, EC and Patta have been lost,

1)Plot No: 75, 3000 Sqft, Aura Hills, S: No. 301/1, 303/1, 303/2 Neerpair Village, Madhuranthakam Taluk, Kancheepuram (Dt) with in the Sub-Registration District of Cheyyur and in the Registration District of chengalpet.

2)Plot No: 76, 3000 Sqft, Aura Hills, S: No: 301/1, 303/1, 303/2 Neerpair Village, Madhuranthakkam Taluk, Kancheepuram (Dt). within the Sub-Registration District of Cheyyur and in the Registration District of chengalpet.

3)B- 30, 2400 Sqft, ECR Green Citadel, S.NoL 329/1B, 337/1B Manamai Village, Thirukazhukundram Taluk, Kancheepuram Dt - within the Sub Registration District of Thirukazhukundram and Registration District of Chengalpet.

If anybody trace the above documents, I am requesting you to inform about this to the below mentioned mobile number and I request to send the above documents if traced to the below mentioned address

ADDRESS :
Mrs Jorige Kameswari Rani
W/O Late Mr. Jorige Sreenivasa Jagadeesh, Resident of C 301,
TVH Park Villa Apartment, Vinayagar Nagar, Thoraipakkam, Chennai 600 096
Mobile +Number: 86800 71749.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 7 / 2022

చిరుకూరి మాలకొండయ్య – వాది

వర్సెస్

కసిరెడ్డి వీర నారాయణ @ వీరనారాయణ రెడ్డి – ప్రతివాది

టు,
కసిరెడ్డి వీర నారాయణ @ వీర నారాయణ రెడ్డి,
S/o **వెంకటయ్య @ వెంకటరెడ్డి,**
డోరు నెం.1-20, పాలేటిపల్లి గ్రామం,
H/o తలకొండ పాడు గ్రామం, పి.సి.పల్లి మండలం (పెద చెర్లోపల్లి), ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాదిగా ఉన్నారు. మీ పై కోర్టు నుండి అనేక సార్లు వాది నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను **తేది: 26-06-2023** కి వాయిదా వేసియున్నారు. కావున ఆదినము **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 26-06-2023

ఇట్లు
చిడిపోతు హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు

ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి

బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

యోగాతో శారీరక, మానసిక అభివృద్ధి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి యోగా చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బాపట్ల క్రీడా వికాస కేంద్రం ఆవరణలో జరిగింది. అధికారులు, విద్యార్థులు యోగాసనాలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో యోగాకు ప్రాచీన కాలం నుంచి ఎంతో ప్రాచుర్యం ఉందని కలెక్టర్ తెలిపారు. యోగాతో మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తించి ప్రతి ఒక్కరూ యోగాపై దృష్టి సారించాలన్నారు. యోగ ప్రాసస్త్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2014 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితిలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అత్యధిక దేశాలు యోగాను ఆహ్వానించాయన్నారు. సర్వరోగ నివారణ వైద్యంగా యోగాను ప్రపంచ దేశాలకు భారతదేశం ఇచ్చిన గొప్ప బహుమానంగా కలెక్టర్ అభివర్ణించారు. యోగాతో కలిగే ప్రయోజనాలను ఆయుష్ శాఖ సీనియర్ వైద్యులు డాక్టర్ బాలప్రభావతి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, వ్యాధి నిరోధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్ టి ఓ చంద్రశేఖర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం మదన్‌మోహన్, జలవనరుల శాఖ ఎస్ఈ మురళికష్ణ, ఎల్‌డిఎం శివకృష్ట పాల్గొన్నారు.

Ph: 08592-233005

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, భాగ్యనగర్ 1వ లైను- ఒంగోలు.

మహాజన సభ సమావేశము

ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల మరియు క్యూరర్ల సహకార మార్కెటింగ్ సంఘము లిమిటెడ్, ఒంగోలు యొక్క మహాజన సభ తేది : 07-07-2023 శుక్రవారం మధ్యాహ్నం గం. 3-00లకు సంఘ ప్రధాన కార్యాలయము నందు సంఘ అధ్యక్షులు శ్రీ తాటిపర్తి సుబ్బారెడ్డి గారి అధ్యక్షతన జరుగును. కావున మహాజన సభ సభ్యులు అందరూ హాజరు కావలసినదిగా కోరడమైనది

క్విజ్‌లో 'ప్రభుత్వ' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఆర్‌బిఐ నిర్వహించిన క్విజ్ పోటీలలో పి వర్షిత, ఎం యజ్ఞశ్రీ ప్రథమ బహుమతి సాధించారు. రెండో బహుమతిని మల్లికార్జునపురం ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు దేవాదాస్, గోపికష్ణ సాధించారు. మూడవ బహుమతిని పెద్దబొమ్మలాపురం హై స్కూల్ విద్యార్థులు తేజ అపర్ణ, స్వాతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బి మస్తాన్‌నాయక్, ఉపాధ్యాయులు కొండల్ రావు, పి శ్రీనివాసలు, దోర్నాల యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వైపాలెం విద్యార్థుల విజయదుందుభి

యర్రగొండపాలెం: త్రిపురాంతకంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో యగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కరణం జయ సాయి చైతన్య, రాచీటి ఆషారాణిలు 20కి 18 మార్కులు సాధించారు. రెండు మండలాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఐదు వేల నగదు, ప్రశంసా పత్రం కైవసం చేసుకున్నారు. ఈ నెల 28న జిల్లాస్థాయిలో ఒంగోలులో నిర్వహించే ఆర్బిఐ క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్‌ని ఎంఈఓ రాజశేఖర్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజలకు భరోసా ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామం తిరగాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రతి గ్రామంలో వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తిరగాలి. సమస్యలు ఏమైనా ఉన్నాయనేది జనాన్ని అడిగి నమోదు చేయాలి. వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయిలో ఒకరు గ్రామానికి వెళ్లి పూర్తిగా పరిష్కారం చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తిచేయాలని కోరారు. ఇందులో ఎమ్మెల్యేలు ప్రతి గ్రామం వెళ్లాల్సి ఉంది. ప్రజలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఇప్పటివరకూ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు చెప్పాల్సి ఉంది. ఇంటింటికీ తిరిగి వీటిని గుర్తించాల్సిందిగా ఎమ్మెల్యేలకు సూచించారు. జిల్లా నుంచి సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు హాజరయ్యారు.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A NO 840/2022
IN
O.S NO :179/2015

పోతుకూచి అమృతవల్లి ..... **పిటిషనర్/వాది**

వర్సెస్

పోచంచర్ల సుబ్బరాయుడు(డైడ్) మరియు వగైరాలు
.... **రెస్పాండెంట్లు / ప్రతివాదులు**

To
బొమ్మల నాగేశ్వరరావు తండ్రి లేటు వెంకటేశ్వర్లు, తమ్మవరం గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.
(7వ రెస్పాండెంట్)

పై నంబరు దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన బొమ్మల వెంకటేశ్వర్లు గారు దావా పెండింగులో యుండగా మరణించి నందున వారి వారసులను దావాలో పార్టీగా చేర్చు పిటీషన్ దాఖలలో జరిగిన ఎబౌట్‌మెంట్ పిరియడును సెటసైడ్ చేయమని ఆర్డర్ 22 రూల్ 9 సీపీసీ ప్రకారం పిటిషనర్ దాఖలు చేసిన పై నెంబరు పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను జారీకానందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా తేది 10.7.2023న ఉదయం 10:30 ని!! కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవకముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-6-23 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ అద్దంకి,
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం : **9948788290**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A NO :839/2022
IN
O.S NO :179/2015

పోతుకూచి అమృతవల్లి ..... **పిటిషనర్ / వాది**

వర్సెస్

పోచంచర్ల సుబ్బరాయుడు(డైడ్) మరియు వగైరాలు
....**రెస్పాండెంట్లు / ప్రతివాదులు**

To
బొమ్మల నాగేశ్వరరావు తండ్రి లేటు వెంకటేశ్వర్లు, తమ్మవరం గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.
(7వ రెస్పాండెంట్)

పై నంబరు పిటిషనను దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన బొమ్మల వెంకటేశ్వర్లు గారు దావా పెండింగులో యుండగా మరణించి నందున వారి తాలూకు వారసులను దావాలో పార్టీగా చేర్చి పిటిషన్ దాఖలలో జరిగిన ఆలస్యమును గూర్చి మన్నించమని కోరుచూ పిటిషనర్ దాఖలు చేసిన పై నెంబరు పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను జారీకానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది 10-7-2023న ఉదయం 10:30 ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవ కముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-6-23 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ అద్దంకి,
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం: **9948788290**

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A NO : 841/2022
IN
O.S NO : 179/2015

పోతుకూచి అమృతవల్లి ..... **పిటిషనర్/వాది**

వర్సెస్

పోచంచర్ల సుబ్బరాయుడు(డైడ్) మరియు వగైరాలు
.... **రెస్పాండెంట్లు / ప్రతివాదులు**

To
బొమ్మల నాగేశ్వరరావు తండ్రి లేటు వెంకటేశ్వర్లు, తమ్మవరం గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.
(7వ రెస్పాండెంట్)

పై నంబరు దావాలో 5వ ప్రతివాదిగా చూపబడిన బొమ్మల వెంకటేశ్వర్లు గారు దావా పెండింగులో యుండగా మరణించి నందున వారి వారసుడుగా మిమ్ములను చేర్చమని కోరుచూ పై నెంబరు న పిటిషనరు ఆర్డర్ 22 రూల్ 4 సి పి సి ప్రకారం పిటిషన్ దాఖలు చేసి ఉండగా సదరు పిటిషన్ పై పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను జారీకానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా తేది 10-7-2023న ఉదయం 10:30 ని.కు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలవ కముగా తెలియ జేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

అద్దంకి ఇట్లు
20-6-23 **పంచాగ్నుల రమేష్**
అడ్వకేట్ అద్దంకి,
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం : **9948788290**

లబ్ధిదారులకు 'సంక్షేమం' సత్వరం చేరాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సత్వరం చేరేలా అధికారులు కృషి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. మండల కేంద్రం మార్టూరు గన్నవరం రోడ్డులోని జగనన్న లే అవుట్‌లో నిర్మాణాలు జరుపుకున్న 550 ప్లాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఏమన్న సమస్యలు ఎదుర్కొంటున్నారా.... అని ఆరా తీశారు. కాలనీలో డ్రైనేజీ, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి కాలనీవాసులు తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డ్వాక్రా గ్రూపుల ద్వారా మంజూరైన రూ.35 వేల రుణాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటగా ఇసుకదర్శి గ్రామంలో రూ.1.60 లక్షల నిధులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు - నేడు పథకం ద్వారా నిర్మాణం జరుపుకుంటున్న 7వ తరగతి గదులు, ప్రహరీ గోడలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ స్వయంగా తిని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్ పదో తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రంలో సమస్యలు పరిష్కరించే మెళకువలు నేర్పించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పురస్కారాలు అందుకోవాలని సూచించారు. అనంతరం మార్టూరులోని జగనన్న కాలనీ లే అవుట్, సచివాలయం-3, సుగాలి తండాలోని రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి ఉద్యోగులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ రవీందర్, డిసిడిఓ సువార్తమ్మ, స్థానిక తహశీల్దార్ బత్తుల వెంకటరెడ్డి, ఎంపిడిఓ తోట కృష్ణకుమారి, హౌసింగ్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

మార్టూరు జగనన్న లేఅవుట్లో పర్యటిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

తీవ్రంగా గాయపడిన చక్రవర్తి

స్కూటీని ఢీకొన్న కారు.. వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

స్కూటీని ఇన్నోవా కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. హైవే అంబులెన్సు సిబ్బంది ప్రేమ్‌చంద్, సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన చక్రవర్తి వివిధ ఫంక్షన్లకు కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఇదే పనిమీద ఒంగోలు వెళుతున్నాడు. ఇతని స్కూటీని బొల్లాపల్లి టోల్ ప్లాజా సమీపంలోని కోలలపూడి ఆర్చి వద్ద జాతీయ రహదారిపై వెనుక నుంచి అతి వేగంగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు స్కూటీపై నుంచి ఎగిరి కింద పడిన చక్రవర్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి వెళ్లాడు. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని ముందుగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు సర్వజన సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు 108 వాహనంలో తరలించారు.

షటిల్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-అద్దంకి

జీవిత బీమా సంస్థ నెల్లూరు డివిజన్ పరిధిలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అద్దంకి శాఖకు చెందిన ఎల్ఐసి ఉద్యోగులు విజేతగా నిలిచారు. పురుషులు, మహిళ విభాగంలో పిజిఎల్ ఈశ్వర్, పి సాయివాణి విజేతలుగా నిలిచారు. వీరు ఆగస్టు 3,4 తేదీలలో విశాఖపట్నంలో జరుగు జోనల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని అద్దంకి బ్రాంచి మేనేజర్ వి మాధవకృష్ణ, సిబ్బంది, ఐసిఈయు నాయకులు టి సత్యనారాయణ బుధవారం అభినందించారు. ఈశ్వర్ ఎల్ఐసిలో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి చెస్, రన్నింగ్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచి ఎన్నో బహుమతులు అందుకున్నారు. ప్రకాశం జిల్లా నుండి ఏపీ ఎస్‌బిఏ కోచ్‌గా గుర్తింపు పొందారు. కందుకూరు ప్రాంతంలోని క్రీడాకారులకు ఈయన ప్రేరణగా నిలుస్తున్నారు. ఉచితంగా షటిల్ కోచింగ్ ఇస్తుంటారు.

బహుమతి అందుకుంటున్న దృశ్యం

'జగనన్న సురక్ష' ద్వారా సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

అర్హత ప్రామాణికంగా ప్రతి పౌరుడు తనకు సంబంధించిన సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమం గురించి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలందరికీ తప్పనిసరిగా తెలియజేయాలని ఎంపిడిఓ బి శ్రీనివాసరావు అన్నారు. జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం చెరుకుపల్లిలో నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపిడిఓ బి శ్రీనివాసరావు, తహశీల్దార్ డి మల్లికార్జునరావు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ నెల 24వ తేదీ నుంచి ప్రతి గ్రామంలో ప్రజలతో సంబంధాలు కలిగిఉండి వారికి అవగాహన కల్పించి వారికి సంబంధించిన సర్టిఫికెట్లు, వివిధ రకాలైన పత్రాలు మంజూరుకు ఆ గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపుల ద్వారా వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా మంజూరు చేయించేందుకు తోడ్పడాలని కోరారు. అదేవిధంగా సురక్ష పథకం సమాచారం, వాటి విధి విధానాల గురించి అవగాహన కల్పించారు. పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ట్రాక్టర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలైన ఘటన మార్టూరు సమీపంలోని రాజుపాలెం పోలీస్ చెక్‌పోస్ట్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది పిచ్చయ్య కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణానికి చెందిన వి ప్రవీణ్ వ్యక్తిగత పనుల నిమిత్తం తన బైక్‌పై గుంటూరు వెళుతున్నాడు. ఇతని బైక్ రాజుపాలెం వద్ద ఎదురుగా రాంగ్ రూట్‌లో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ప్రవీణ్ తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిపోయాడు. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నర్సరీ యజమానులకు నేడు అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

నర్సరీ యజమానులకు జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం మార్టూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన అధికారి హనుమంత్ నాయక్ బుధవారం తెలిపారు. షేడ్ నెట్ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, లైసెన్స్ పొందే విధానం, రిజిస్టర్లు- బిల్లు పుస్తకాలు నిర్వహించుకునే విధానాలపై నర్సరీ యజమానులకు జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యాన అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు మార్టూరు, ఉద్యాన, వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించి తగు సూచనలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉద్యాన అధికారి కోరారు.

ప్రతిభావంతులకు ఆప్తమిత్ర సహకారం

ప్రజాశక్తి-రేపల్లె

ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగ అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మంగ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 2022-23 సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయం అన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.10 వేల నగదు, పాఠశాల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన వారికి రూ.5 వేల నగదును పంపిణీ చేశారు. జూనియర్ కళాశాల నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందిన అనిల్‌కు రూ.10 వేలు నగదు బహుమతి ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ గుప్తా, కమిషనర్ పార్థసారథి, ఆప్తమిత్ర సభ్యులు గూడపాటి గోపాలకృష్ణ, ప్రసాద్, రవికిశోర్, రాగం మాధవి పాల్గొన్నారు.

అటవీ శాఖ ప్రొటెక్షన్ వాచర్‌పై దాడి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం అటవీ శాఖ పరిధిలో ఉన్న దద్దనాల బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్‌గా విధులు నిర్వహిస్తున్న భూమని తాతయ్యపై పులిచెర్ల చిన్న పోతన్న, దేవయ్య మంగళవారం రాత్రి చెన్నుపల్లి వద్ద కర్రలతో దాడి చేశారు. గాయపడిన తాతయ్యను ఐటిడిఏ అంబులెన్స్ డ్రైవర్ నల్లగాటి వెంకట్రామయ్య నాయుడు తన వాహనంలో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చెవి వద్ద గాయం కావటంతో మూడు కుట్లు వేసి చికిత్స చేశామని వైద్యులు తెలిపారు.

రూ.83 కోట్లతో రుణ ప్రణాళిక

ప్రజాశక్తి-బాపట్ల

వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి క్రెడిట్ క్యాంపులు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బాపట్ల ఎంపిడిఓ పి రాధాకృష్ణ అన్నారు. బుధవారం బాపట్ల వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించిన క్రెడిట్ క్యాంపుల ద్వారా లబ్ధిదారుల ఎంపిక అనే అంశంపై ఆయన మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బాపట్ల మండలంలో 6 వేల 2 వందల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి రూ.83 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 35 శాతం సబ్సిడీతో రుణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల మహిళలు యూనిట్లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ ప్రశాంతి మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు సంబంధించి ఐదుగురు రైతులతో గ్రూప్ ఏర్పాటు చేసుకొని వ్యవసాయ శాఖ అందించే పరికరాలను 40 శాతం సబ్సిడీతో పొందవచ్చని అన్నారు. మత్స్యశాఖ ప్రతినిధి జి మరియదాసు మాట్లాడుతూ ఫిష్ ఆంధ్ర యూనిట్ ఏర్పాటుకు సబ్సిడీ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా బోటు, వల, ఇంజన్ ఒక యూనిట్‌గా సబ్సిడీతో ఇస్తున్నట్లు తెలిపారు. పశుసంవర్థక శాఖ ద్వారా పశు బీమా పథకంతో డైరీ యూనిట్ ఏర్పాటుకు 35 శాతం సబ్సిడీతో ఉన్న అవకాశాలను పాడి రైతులు వినియోగించుకోవాలన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం డి. సురేష్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సబ్సిడీతో కూడిన యూనిట్లతో పాటుగా కిరాణా, బట్టలు, చిరు వ్యాపారాలతో పాటు గేదెలు, గొర్రెలు కొనుగోలు చేసుకునేందుకు తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిసిలు సుమలత, రత్నరాజు, శివరాం ప్రసాద్, ప్రకాష్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వివోఏలు వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ రాధాకృష్ణ

రెండో రోజు రుణమేళాలో 450 మందికి ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు రెండో రోజు జరిగిన రుణమేళాలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి సుమారు 450 మందికి పైగా పాల్గొన్నట్లు ఎంపిపి డివి లలితకుమారి తెలిపారు. ఆయా యూనిట్లకు జరిగిన ఇంటర్వ్యూలలో పలువురు బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏపిఎం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన పెంచాలి

ప్రజాశక్తి-బాపట్ల: విద్యార్థుల్లో సమీకృత ఆర్థిక అభివృద్ధిపై ఉన్నత పాఠశాల విద్యార్థుల్లో ప్రత్యేక అవగాహన కల్పించాలని బాపట్ల యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె శివకృష్ణ అన్నారు. బుధవారం బాపట్ల మండలంలో 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ రాష్ట్ర ఆర్థికశాఖ ఆర్థిక సమీకృత అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్ పర్యవేక్షణలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి శివకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థుల్లో అధిక ఖర్చులపై అదుపు ఉంటే పొదుపు సాధ్యమనే అంశాలను విద్యార్థులకు వివరించాలన్నారు. విజేతలైన బాపట్ల ఎస్ఎంజి హైస్కూలు విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.5 వేలు, కెబి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ద్వితీయ బహుమతి రూ.4 వేలు, చెరువు జమ్ములపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు మూడో బహుమతి రూ.3 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారి ఎ మారుతీరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ వివాదంలో మహిళపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని చెన్నారాయునిపల్లె గ్రామంలో బంధువుల మధ్య బుధవారం భూ వివాదం జరిగింది. అది కాస్తా తీవ్ర ఘర్షణగా మారింది. దీంతో ఆగ్రహానికి గురైన నారాయణ రెడ్డి గొడ్డలితో లక్ష్మీదేవిపై దాడి చేయడంతో భుజానికి తీవ్ర గాయమైంది. క్షతగాత్రురాలిని మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. బాధితురాలి కుమారుడు రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి కోటయ్య తెలిపారు.

పాలుట్లలో దాహం కేకలు

- మరమ్మతులకు గురైన బోరులు
- పట్టించుకోని అధికారులు
- నీటి కోసం గిరిజనుల ఇక్కట్లు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అది నల్లమల అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజన గూడెం. యర్రగొండపాలెం నుంచి ఆ గూడేనికి 47 కిమీ దూరం. ఎలాంటి రహదారి లేదు. పాలుట్ల చేరాలంటే తొమ్మిది కొండలు, ఆరు చలమలు, రెండు వాగులు దాటాల్సిందే. పాలుట్ల గిరిజన గూడెంలో 300 కుటుంబాల చెంచు గిరిజనులు, 300 కుటుంబాలకు చెందిన సుగాలి గిరిజనులు నివసిస్తున్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో పాలుట్లను ప్రభుత్వం గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. ఇక్కడి భూములు సారవంతమైనవి కావడంతో గిరిజనులు అనేక ఇబ్బందులు ఉన్నా అక్కడే జీవనం సాగిస్తున్నారు. నీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. ఊట బావి నీటిపై ఆధారపడి కాలం నెట్టుకొస్తున్నారు.

టిడిపి ప్రభుత్వ హయాంలో..

టిడిపి ప్రభుత్వంలో 2014లో ఎనిమిది డీప్‌బోర్లు ఏర్పాటు చేశారు. ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి. మోటార్లకు ట్యాంకులు ఏర్పాటు చేసి సోలార్ సిస్టంతో అవి పని చేసేలా చర్యలు తీసుకున్నారు. బోర్లు 2019 వరకు బాగా పని చేశాయి. ఆ తర్వాత ఆరు డీప్‌బోర్లలో మోటారు సిస్టం రిపేరుకు వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరూ వాటిని పట్టించుకున్న నాధుడే లేదు.

పాలుట్ల గిరిజన గూడెం

నిరుపయోగంగా మారిన బోరు

గూడెం మొత్తానికి ఊట బావే దిక్కు..

బోర్లకు మరమ్మతులు చేయకపోవడంతో కాలనీ మొత్తానికి ఊట బావే దిక్కయింది. ఆ నీటిని వినియోగించడం వల్ల గజ్జి, తామర లాంటి చర్మ వ్యాధులు వస్తున్నాయని గిరిజనులు వాపోతున్నారు. మంచినీటి బోర్లు మరమ్మతులు చేయించి గూడేనికి మంచినీటి సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

నీటి కోసం ఇబ్బందులు

చెవుల బసవమ్మ, పాలుట్ల

బోర్లు చెడిపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఊట బావి దగ్గరకు వెళ్లి లైన్‌లో నిలబడి వంతుల వారీగా నీళ్లు తెచ్చుకుంటున్నాం. నీటి కోసమే ఓ మనిషిని కేటాయించాల్సి వస్తోంది.

కుంటి సాకులు చెబుతున్నారు

ఈదన్న, విటిడిఏ ప్రెసిడెంట్, పాలుట్ల

మరమ్మతులకు గురైన ఆరు బోర్లను రిపేరు చేయించమని అధికారులను అడిగితే కుంటి సాకులు చెబుతున్నారు. పంచాయతీ నిధులతో మీరే రిపేర్లు చేయించు కోవాలంటూ చెబుతున్నారు. నాలుగేళ్ల నుంచి బోర్లకు మరమ్మతులు చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి బోర్లకు మరమ్మతులు చేయించి ప్రజలను తాగునీటి కష్టాల నుంచి గట్టెక్కించాలి.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల పరిధిలోని కెల్లంపల్లి ఆర్‌బికెలో వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ, ఎఒ ఫారూక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు ముందుగా చేపట్టాల్సిన వేసవి దుక్కులు,మట్టి నమూనాల సేకరణ, పచ్చి రొట్ట పైర్ల సాగు గురించి అవగామన కలించారు. అనంతరం ఆర్‌బికెలోని రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో విఎఎ గిరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పై అవగాహన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని నాగంపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అద్దంకి శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ఈనెల 23న ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు, చినమనగుండం ఎంపిటిసి కోంద్రు వెంకటేశ్వర్లు, నాగంపల్లి మాజీ సర్పంచి తాతిరెడ్డి పెద్దవెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కాసిం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పిసిపల్లి :** మండల పరిధిలోని పెదఇర్లపాడు సచివాలయంలో ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి డి.మల్లేశ్వరి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పైపు లైన్ పనులను పరిశీలిస్తున్న సర్పంచి

పైపులైన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

రైల్వే 3వ లైన్ నిర్మాణ పనులు పూర్తయితేనే టంగుటూరు మంచినీటి పైపులైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సర్పంచి మద్దిరాల మమత తెలిపారు. పగిలిపోయిన మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను పంచాయతీ పాలకవర్గంతో కలిసి బుధవారం సర్పంచి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, ఉప సర్పంచి మక్కెన కోటేశ్వరరావు, వార్డు సభ్యులు కామని వెంకట్రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానులక అందజేస్తున్న సర్పంచి

జగనన్న విద్యాకానుక అందజేత

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని సర్పంచి పాలూరి లక్ష్మిసాంబ తెలిపారు. మండల పరిధిలోని గనివినిపాడు మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుక బుధవారం అందజేశారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగయ్య, ఎస్‌సి సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌బిఐ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పురిధిలోని కొత్త నరసింహాపురం యుపి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ ప్రతినిధి రఫీ, ప్రధానోపాధ్యాయుడు సైకం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ఆవుల రవికుమార్, షేక్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు. **తర్లుపాడు :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తర్లుపాడులో ఆర్‌బిఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చెన్నారెడ్డిపల్లి హైస్కూల్, కలజువ్వలపాడు, మీర్జాపేట పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మేనేజర్ దేవరకొండబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్, ఉపాధ్యాయులు పెరుమాళ్ళ కోటిమోహన్, రామారావు, గోసు సుజాత, చంద్రశేఖర్, రమేష్, నరేంద్ర, బ్యాంకు సిబ్బంది తిరుపతయ్య పాల్గొన్నారు.

చీమకుర్తి : ఆర్‌బిఐ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫైనాషియల్ లెటరసీ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, గాడిపర్తివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని, పల్లామల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతిని సాధించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ప్రతినిధి ఎస్.రాజు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఆర్‌బిఐ అఖిల భారతి అనే అంశంపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని సిఎన్ వరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, నల్లమడుగుల జడ్‌పి హైస్కుల్ విద్యార్థులు ద్వితీయ స్థానం, సిఎస్.పురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలకు వరుసగా రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్.పురం కెనరా బ్యాంక్ ప్రతినిధి దేవ దత్తు. ఎంఇఒ ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎస్‌పురంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వెలిగండ్లలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తర్లుపాడులో బహుమతులు అందజేస్తున్న దృశ్యం

రథయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

టిడిపి మినీ మ్యానిఫెస్టోను ప్రజలకు చేరువ చేసేందుకు చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర 23న మద్దిపాడు మండలంలోని ప్రవేశించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంతిబాబు బుధవారం తెలిపారు. ఈనెల 23న ఉదయం 10.00 గంటలకు గుండ్లపల్లి గ్రోత్ సెంటర్ వద్ద చైతన్య రథయాత్ర మండలంలోకి ప్రవేశిం చనున్నట్లు తెలిపారు. 10.30 గంటలకు గ్రోత్ సెంటర్‌పై సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. 11.00 గంటలకు తిమ్మనపాలెం నుంచి నాగులుప్పలపాడు వరకు చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రూ.10 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు పై సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. 11.30 గంటలకు మద్దిపాడు మెయిన్ సెంటర్‌లోని ఎన్‌టిఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించనున్నట్లు తెలిపారు. 11.45 గంటల నుంచి 12.30 గంటల వరూ మల్లవరం రిజర్వాయర్ గేట్లు పరిశీలన,సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం కొస్టాల్ సెంటర్‌లో ఓటర్లను ప్రభావితం చేసే ముఖ్య నాయకులతో నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం.6.15 గంటలకు నందిపాడులో రచ్చబండ, అనంతరం పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రూ.23 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని సోమరాజుపల్లి గ్రామానికి చెందిన వాలంటీర్ ఉంగరాలు రాజేష్ ఎడమ కాలికి ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో ఆయన కాలు తీసి వేయాల్సి వచ్చింది. ఈ విషయం గురించి తెలుసుకున్న సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు బాధితులు ఉంగరాల రాజేష్‌ను పరామర్శించారు. తమ వంతు సాయంగా రూ. 23వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం.సుధాకర్‌రావు, డిజిటల్ అసిస్టెంట్ పి.శ్రీనివాసులురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేంద్రబాబు. ఎఎన్‌ఎం త్రివేణి, మహిళా పోలీస్ కళ్యాణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక. వాలంటీర్లు వల్లూరి రవిప్రసాద్. షేక్.అజముల్లా, పొనుగోటి లాజర్, శీలం సాయి, బ్రహ్మేంద్రనాయుడు పాల్గొన్నారు.

జనరేటర్‌కు డబ్బులు లేవా..?

- సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల వద్ద జనరేటర్లు లేక అవస్థలు

- కరెంటు పోతే నీటి సరఫరా బంద్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఏడాదికి దాదాపు రూ.150 కోట్ల బడ్జెట్. ప్రతి నెలా కోట్లకు కోట్లు అభివృద్ధి పనులకు టెండర్లు. అక్కడో, ఇక్కడో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు. ఇదంతా మేడిపండు చూడు మేలిమై ఉండు...పొట్టవిప్పి చూడు పురుగులుండు అన్న చందంగా ఒంగోలు నగరపాలక సంస్థలో కొనసాగుతోంది. గత నెలలో కొద్ది రోజులు వర్షాలు కురిశాయి. ఈనెలలో మూడు రోజుల నుంచి వర్షాలు పడుతున్నాయి. ఈదురు గాలుల దెబ్బకు కరెంటు సరఫరాలో అంతరాయం కలిగింది. నాలుగు గంటల పాటు కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడితే నగరంలో ఒక రోజంతా నీటి సరఫరాను నిలిపివేస్తున్నారు. ఇదేమిటంటే కరెంటు సరఫరాలో అంతరాయాల వల్ల నీటిని ఫిల్టర్ చేసుకోవడంలో ఆటంకాలు వచ్చాయని చెబుతున్నారు.

జనరేటర్లు ఏర్పాటులో నిర్లక్ష్యం..

నగరంలో రెండు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, మూడు ఫిల్టర్ బెడ్‌లు ఉన్నాయి. వీటి వద్ద 24 గంటలు మోటార్లు పనిచేస్తేనే నగరంలో మూడు రోజులకోసారి నీరిచ్చే పరిస్థితి ఉంది. రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ చాలా కీలకం. నగరంలోని 70శాతం ప్రాంతాలకు సరఫరా అయ్యేనీరు ఇక్కడి పిల్టర్ బెడ్ నుంచే ఓవర్ హెడ్ ట్యాంకులకు చేరుతుంది. అక్కడ నుంచి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఇంత కీలకమైన రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఫిల్టర్ బెడ్ వద్ద జనరేటరే లేదు. కనీసం రూ.10 లక్షలు ఖర్చు చేస్తే అక్కడ జనరేటర్ ఏర్పాటు చేసుకొని, కరెంటు అంతరాయాలను అధిగమించే అవకాశం ఉంది. అయినప్పటికీ పట్టించుకున్న నాధుడు లేడు. ఒకటో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు వద్ద జనరేటర్ మరమ్మతులకు గురై ఏళ్లు గడుస్తోంది. దానికి రిపేర్ చేయించకుండా జనరేటర్ ఉన్న గదికి తాళం వేశారు. న్యూ ఫిల్టర్ బెడ్, ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ వద్దఉన్న ఫిల్టర్ బెడ్‌ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలే లేవు.

జనరేటర్ మరమ్మతులకు గురి కాడడంతో మూతవేసిన గది

-రూ.50లక్షలు కేటాయిస్తే సమస్యకు పరిష్కారం....

సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్‌ల వద్ద ఐదు జనరేటర్లు ఏర్పాటు చేసుకుంటే కరెంటు సమస్యలను అధిగమించవచ్చని దిగువ స్థాయి సిబ్బంది చెబుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.50 లక్షలు ఖర్చు అవుతోందని చెబుతున్నారు. అంత పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం ఇష్టం లేకుంటే రూ.10లక్షలు పెట్టి కనీసం రెండో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు ఫిల్టర్ బెడ్ వద్దనైనా జనరేటర్ ఏర్పాటు చేసుకుంటే ఎంతో మేలని చెబుతున్నారు.

లక్షలు పెట్టి విహార యాత్రలు....

కార్పొరేటర్లు ఇటీవల విజ్ఞాన యాత్ర పేరుతో విహార యాత్రకు వెళ్లివచ్చారు. దాదాపు 12 రోజులు కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు జనం సొమ్ముతో జల్సా చేశారు. ఇందుకోసం మొదటగా సుమారు రూ.35 లక్షలు వృథా అయ్యాయి. మొదట ఏర్పాటు చేసుకున్న ట్రిప్పు అనివార్య కారణాల వల్ల రద్దు కావడంతో ఆడబ్బులు వృథా అయ్యాయి. మళ్లీ రూ.40లక్షలు కేటాయించి ట్రిప్పుకు వెళ్లివచ్చారు. ఈ ఖర్చులో కొద్ది మొత్తం డబ్బులు కేటాయించినా నగరపాలక సంస్థను పట్టిపీడిస్తున్న జనరేటర్ల సమస్య పరిష్కారమయ్యేది.

డబ్బులు లేకనా...? కొనడం ఇష్టం లేకనా...?

నగరంలో వేసవి కాలం, వర్షాకాలం తరచూ కరెంటు సరఫరాలో అంతరాయాలు రావడం సహజం. ఒక్కో సారి గంటల తరబడి అవాంతరాలు వస్తుంటాయి. వాటిని సాకుగా చూపి నగరంలో నీటి సరఫరాను నిలిపి వేస్తున్నారు. ప్రస్తుతం నగరంలో మూడు రోజులకోసారి నీటి సరఫరా జరుగుతోంది. కరెంటు సరఫరాలో అవాంతరాలు వస్తే ఈ షెడ్యూల్ కాస్త నాలుగు రోజులకు మారిపోతుంది. కొన్ని ప్రాంతాలకు ఐదు రోజులకు కూడా నీరిచ్చే పరిస్థితి ఉంది. ఇంతకీ జనరేటర్లు కొనేందుకు కార్పొరేషన్‌లో డబ్బులు లేవా...? లేక జనరేటర్లు కొనడం ఇష్టం లేదా...? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.

96 పొగాకు బేళ్లు తిరస్కరణ

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని అయ్యపురాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 956 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 860 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 96 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.237.54 పైసలు, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.150 పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

యర్రగొండపాలెంలో వర్షం

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో డ్రైనేజీలు పొంగి పొర్లాయి. నీటి కుంటలు నిండాయి. రోడ్లపై పారాయి. వాతావరణం చల్లబడింది. వడగాలులతో ఇబ్బందులు పడుతున్న తమకు ఈ వర్షం కొంత మేరకు చల్లదనాన్ని ఇచ్చినట్లేనని ప్రజలు చెబుతున్నారు.

పోషకాహారం అందజేస్తున్న డాక్టర్ కనక దుర్గ

పోషకాహారం అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో చెంచు గిరిజన బాలింతరు, గర్భిణులకు బుధవారం పోషకాహారం పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, డెంటల్ డాక్టర్ హీనా చేతుల మీదుగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ డాక్టర్ గుర్రం శేఖర్ పోషకాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బూచేపల్లిని కలిసిన గ్రామస్తులు

ప్రజాశక్తి-కురిచేడు

స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో కొండపై ఉన్న శ్రీ కోన వల్లభరాయుని గుడికి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. దీంతో గుడికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పెద్దలు, దేవాలయ నిర్వాహకులు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని చీమకుర్తిలో వారి నివాసంలో బుధవారం కలిశారు. గుడికి వెళ్లే రహదారిని సిమెంట్ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా పరిషత్ గ్రాంటు నుంచి నిధులు మంజూరుకు కృషి చేస్తామని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వీరంగంధం కోటయ్య, వీరాయ పాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జి. గురునాథం, రవి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శివప్రసాద్‌రెడ్డితో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి -సంతనూతలపాడు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయ ప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని ఎం.వేములపాడు, చిలకపాడు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలకు ఆరు వారాల నుంచి వేతనాలు ఇవ్వలేదని తెలిపారు.కూలీకు రోజు వారీ వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్ను తుందన్నారు. అందులో భాగంగా ఉపాధి హామీ చట్టానికి నిధులు తగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అన్నవరపు శేషారావు, నాయకులు వెంకటరత్నం, ముసలయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

పిడుగు పాటుకు ఓ్యక్తి మృతిచెందాడు. ఈఘటన మండల పరిధిలోని గొల్లవాండ్లపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు (45) గొర్రెలను మేత కోసం పొలం తోలుకెళ్లారు. ఆ సమయంలో భారీ వర్షం కురిసింది. పిడుగు పడటంతో ఆయన అక్కడికక్కడే మతి చెందాడు.

మృతిచెందిన వెంకటేశ్వర్లు

రెండు గేదెలు దుర్మరణం

ప్రజాశక్తి-దర్శి

పిడుగుపాటు రెండు గేదెలు దుర్మరణం చెందాయి. ఈ ఘటన దర్శి నగరపంచాయతీలో శివరాజ్‌నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. శివరాజ్‌నగర్‌కు చెందిన సారెడ్డి గంగిరెడ్డి రెండు గేదెలను తన ఇంటి వద్ద ఆరు బయట చెట్టుకు కట్టేశాడు. ఆ చెట్టుపై పిడుగు పడటంతో రెండు గేదెలు అక్కడక్కడే మృతి చెందాయి. మృతిచెందిన గేదెల విలువ రూ. 2 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

విద్యార్థి మృతదేహాన్ని సందర్శిస్తున్న ట్రైనీ ఐపిఎస్ అంకిత

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

ప్రజాశక్తి మార్కాపురం రూరల్

విద్యుత్ షాక్‌తో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని మాల్యవంతునిపాడు గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొడ్డా లక్ష్మీరెడ్డి (14) అనే విద్యార్థి తన మిత్రులతో కలిసి తమ ఇంటి సమీపంలో ఆడుకుంటున్నాడు. అదే సమయంలో విద్యుత్ స్తంభం వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగ తగింది. దీంతో షాక్‌కు గురై లక్ష్మీరెడ్డికి పడిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన స్నేహితులు స్థానికులకు తెలిపారు. స్థానికులు లక్ష్మీరెడ్డిని హుటాహుటిన ఆటోలో మార్కాపురం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. సమాచారం అందుకున్న మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి, ట్రైనీ ఐపిఎస్ అధికారి అంకిత సురానా మహావీర్, సిఐ భీమా నాయక్, గ్రామీణ ఎస్ఐ అర్.సుమన్ మాల్యవంతునిపాడు విచ్చేసి బాలుడి మతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ షాక్‌తో ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని తూర్పువీరాయపాలెంలో ఓ యువతి విద్యుత్ షాక్‌తో మృతిచెంది. గ్రామానికి చెందిన యరమల నాగేంద్రం (47) ఇంట్లో కరెంట్ స్విచ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది.

ఉపాధి కోర్సుల కేంద్రం.. సాయిబాబా ఐటిఐ

కాలేజీ ప్రిన్సిపల్ బీరయ్య

ప్రజాశక్తి-అద్దంకి

సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో వృత్తి విద్యా కోర్సులకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని సాయిబాబా ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ కె బీరయ్య అన్నారు. సమాజ అవసరాలకు సరిపడిన వృత్తి నిపుణులు లేరని, ఐటిఐ వంటి కోర్సులు చదవడం ద్వారా, ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆయన అన్నారు. కొన్ని కంపెనీలలో ఉద్యోగాలు కూడా లభిస్తాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా అద్దంకిలో కొన్ని వేల మందికి శిక్షణ ఇచ్చి మెరుగైన ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో తమ సంస్థ మంచి కృషి చేసిందని అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ఐటీఐలో చేరవచ్చని అన్నారు. ఐటిఐ కోర్సులు పూర్తి చేసుకుంటూనే ఇంటర్ కూడా పూర్తి చేసుకునే అవకాశం వారికి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రయోగాత్మకమైన విధానాలతో డిజిటల్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కూడా ఉందని, చదువులో వెనుకబడిన విద్యార్థులు ఐటిఐని ఎంచుకోవడం ద్వారా జీవితంలో త్వరగా స్థిరపడతారని అన్నారు. నిరుద్యోగ భూతానికి చిక్కకుండా ఉపాధి పొందుతారని బీరయ్య చెప్పారు.

విద్యార్థుల భవితకు భరోసా... భవిష్య

సంస్థ డైరెక్టర్ పి మధుసూదనరెడ్డి

ప్రజాశక్తి-అద్దంకి

విద్యార్థుల స్థాయి ఏదైనా వారికి వారి మీద నమ్మకం కల్పించి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా వారిని సన్నద్ధం చేయటమే భవిష్య హైస్కూల్ ప్రాథమిక లక్ష్యమని ఆ సంస్థ డైరెక్టర్ పి మధుసూదన్‌రెడ్డి అన్నారు. తమ స్కూల్ ఆరంభం నుంచి అదే లక్ష్యంతో పని చేస్తున్నామని తద్వారా ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తే కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారని అన్నారు. తమ పాఠశాలకు చెందిన టి రోహిత్ ఆనంద్ 581 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. 550కి పైగా మార్కులను 11 మంది విద్యార్థులు, 500 పైబడి 24 మంది, 450 పైబడి 33 మంది అత్యుత్తమ ఫలితాలు సాధించారని చెప్పారు. జిల్లాలోనే అత్యధిక సగటు ఫలితాలను సాధించిన సంస్థగా భవిష్య నిలిచిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అన్ని క్లాసులను డిజిటల్ క్లాసులుగా మార్చి మరింత మేలైన విద్యా బోధన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

విద్యా వనరుల కేంద్రంగా అద్దంకి

ప్రజాశక్తి-అద్దంకి

గ్రామీణ స్థాయికి ఎక్కువగా, పట్టణ స్థాయికి తక్కువగా మధ్యస్థంగా అభివృద్ధి చెందుతున్న అద్దంకి విద్యా వనరుల కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. బాపట్ల జిల్లాలో నాణ్యతతో కూడిన విద్యా బోధన అందించే పాఠశాలలున్న జాబితాలో అద్దంకి కూడా ఉంది. ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి ఫలితాలను సాధించడంలో అద్దంకి విద్యార్థులు ముందున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా అద్దంకి పట్టణానికి చెందిన బెల్ అండ్ బెనెట్ విద్యార్థి అనపర్తి అఖిల్ 594 మార్కులు సాధించి జిల్లాలో రెండో స్థానాన్ని సాధించారు. కార్పొరేట్ విద్యాసంస్థలను మినహాయిస్తే జిల్లాలో మొదటి స్థానం ఇదే విద్యార్థికి చెందినట్టు అవుతుంది. అలాగే పట్టణానికి చెందిన హోలీ ఫెయిత్ విద్యాసంస్థకు చెందిన కె యశ్వంత్ కుమార్, ఎన్ సాయి లిఖితలు 593 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రధానంగా ప్రైవేట్ రంగంలో హోలీ ఫెయిత్, బెల్ అండ్ బెనెట్, భవిష్య, ఆర్కిడ్స్, సెయింట్ ఆర్నల్డ్స్, గ్రావిటీ, నాగార్జున వంటి స్థానిక విద్యాసంస్థలతో పాటు శ్రీ చైతన్య, భాష్యం వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు కూడా ఉన్నాయి. పాఠశాల విద్యను బోధించడంలో,

అద్దంకి విహంగ వీక్షణం

అత్యుత్తమ ఫలితాలు సాధించటంలో తల్లిదండ్రుల ఆదరణలో కార్పొరేట్ విద్యా సంస్థల కంటే స్థానికంగా ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలే ముందున్నాయి. గతంలో నెల్లూరుకు చెందిన ఓ కార్పొరేట్ విద్యా సంస్థ ఉన్నప్పటికీ అది తరువాత మూతపడింది. ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థల అడ్మిషన్లలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉంటే ఈ సంవత్సరం కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు ఎక్కువమంది స్థానిక ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు ఆయా విద్యా సంస్థల నిర్వాహకులు చెబుతున్నారు. జూనియర్ కాలేజీలలో కూడా శ్రీసాధన, రాయల్, విశ్వభారతి వంటి స్థానిక ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు కార్పొరేట్ విద్యా సంస్థ శ్రీ చైతన్య కూడా ఉంది. మధ్యతరగతి ఆ పైస్థాయి పిల్లలు కార్పొరేట్ వైపు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటే సాధారణ విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు స్థానికంగా ఉన్న ప్రైవేటు కాలేజీలో చేరుతున్నారు. జూనియర్ కాలేజీల పరీక్ష ఫలితాలను పరిశీలిస్తే కార్పొరేట్ విద్యాసంస్థల కంటే ఇవే మెరుగ్గా ఉన్నాయన్న విషయం బోధపడుతోంది. డిగ్రీ విద్యను బోధించడంలో ఎన్టీఆర్, శ్రీహర్షిణి వంటి విద్యా సంస్థలతో పాటు కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఉంది. డిప్లమో విద్యనందించేందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీతో పాటు సాయిబాబా వంటి ఐటిఐ కాలేజీ కూడా ఆయా కోర్సులను బోధిస్తున్నారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు బోదించే విద్యాసంస్థలతో అద్దంకి కేంద్రం విద్యావనరుల కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. ఇంజనీరింగ్, నర్సింగ్ వంటి విద్యాసంస్థలు కూడా ఉంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు దోహద పడుతుందని, ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు, మేధావులు కోరుతున్నారు.

నిర్మాణాత్మక బోధనతో నిరంతర కృషి

బెల్ అండ్ బెన్నెట్ హైస్కూలు కరస్పాండెంట్ విజయకుమార్

ప్రజాశక్తి-అద్దంకి

విద్యా విధానం పట్ల అవగాహన, విద్యార్థుల శక్తి సామర్థ్యాల పట్ల అంచనాతో నిర్మాణాత్మక విద్యా బోధనతో అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని బెల్ అండ్ బెన్నెట్ హైస్కూల్ కరస్పాండెంట్ విజయ్‌కుమార్ అన్నారు. బాపట్ల జిల్లాలోనే తమ పాఠ శాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం ఆనందకరమైన విషయమని అన్నారు. అందుకు కృషి చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. సమాజ ప్రగతిలో విద్య అతి ముఖ్యమైన సాధనమని, దానికి తగిన విధంగా మెరుగులు దిద్దడం ద్వారా మాత్రమే సమాజ పురోగతిని సాధిస్తుందని బలంగా విశ్వసించి అందుకు తగిన కృషి సాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. టెక్నాలజీ, కంప్యూటర్ అనే పదాలు సమాజంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఈ నేపథ్యంలో వాటి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని అద్దంకిలో మొట్టమొదటిసారిగా గత విద్యా సంవత్సరం

నుంచి కోడింగ్ స్కిల్స్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టి అదనంగా విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతి క్లాసులో డిజిటల్ బోర్డుతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీలతోపాటు రీజనింగ్, జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తద్వారా గ్రామీణ విద్యార్థులకు ట్రిపుల్ బెనిఫిట్ కోర్సును అందించడం ద్వారా సివిల్స్, మెడికల్, ఒలంపియాడ్ వంటి ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలకు పునాదిని స్కూల్ ఎడ్యుకేషన్ నుండే అందిస్తున్నట్లు చెప్పారు. నూతన చదువుల విధానంలోనూ, ఆధునిక వసతులు కల్పించడంలోనూ ముందున్నామని చెప్పటానికి గర్వపడుతున్నామని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షకు 80 మంది విద్యార్థులు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 594 మార్కులతో అనపర్తి అఖిల్ జిల్లాలో రెండో స్థానం సాధించాడని, 550 పైబడి 12 మంది 500 నుంచి 550 మధ్య 16 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. వివిధ సబ్జెక్టులలో వందకి 100 మార్కులు ఆరుగురు, 99 మార్కులు 15 మంది 90 పైబడి మార్కులు 123 మంది సాధించారన్నారు. ప్రతి విద్యార్థికి ప్రతి సబ్జెక్టులో 80 శాతం పైబడి మార్కులు సాధించేలా కషి సాగించాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రత్యేక కృషి సాగిస్తున్నామని విజయ్ కుమార్ తెలిపారు.

ప్రజాశక్తి
గురువారం 22 జూన్ 2023

అత్యుత్తమ ఫలితాల 'హోలీ ఫెయిత్'

పాఠశాల కరస్పాండెంట్ హెప్సిబా అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-అద్దంకి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాబోధనలో సమూల మార్పులు తీసుకురావడం ద్వారానే అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని హెూలీఫెయిత్ కరస్పాండెంట్ హెప్సీబా అరుణ్‌కుమార్ అన్నారు. దాదాపు గత 19 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో అగ్రశ్రేణిలో ఉండటం చిన్న విషయం ఏమీ కాదని ఆమె అన్నారు. తమ విద్యార్థులు మార్కులు సాధించడంలో కష్టంతో బాటు ఇష్టాన్ని క్రమేపీ పెంచుకుంటున్నారని, తద్వారానే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నామని ఆమె అన్నారు. వచ్చిన ప్రతి విజయాన్ని నిలబెట్టుకోవడానికి మేము, మా ఉపాధ్యాయ బృందం పడే కష్టం, ఒత్తిడి కూడా చాలా ఎక్కువగానే ఉంటుందని ఆమె నవ్వుతూ చెప్పారు. హైస్కూల్ చదువులు పూర్తి చేసిన ప్రతి విద్యార్థి తమ కాళ్ల మీద తాము నిలబడేలా విద్యా విధానం ఉండాలని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ సూచిస్తోందని అన్నారు. అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం నుంచి కోడింగ్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రయత్నం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ లాంగ్వేజ్‌లు మాదిరిగానే నిజజీవితంలో కోడింగ్ లాంగ్వేజ్‌ల పాత్ర అత్యంత కీలకంగా మారిందని, తద్వారా అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆమె చెప్పారు. ఈరోజు ఉన్నత విద్యలో ఇంజనీరింగ్, డిగ్రీ లాంటి

హోలీ ఫెయిత్ పాఠశాల భవనం

కోర్సులు పూర్తి చేసినప్పటికీ కంప్యూటర్ లాంగ్వేజ్‌ల మీద ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని, తద్వారానే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఆమె అన్నారు. ప్రతి సంవత్సరం తమ పూర్వ విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించగలుగుతున్నారని అంటే పాఠశాల విద్యలో తాము అనుసరిస్తున్న అకడమిక్ ప్రోగ్రాం, అధ్యాపకుల కృషికి నిదర్శనమని చెప్పారు. 2023 విద్యా సంవత్సరం నుంచి జాతీయ విద్యా విధానంలో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్‌తో పాటు కోడింగ్ అండ్ కాంప్యూటేషనల్ స్కిల్స్‌ను అదనంగా పిల్లలకు బోధించనున్నట్లు ఆమె చెప్పారు. నిత్య జీవితంలో సోషల్ మీడియా, హెల్త్ కేర్, బ్యాంకింగ్, విద్యుత్ వాహనాలు తదితర రంగాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, వీటి వెనుక ఉన్న కోడింగ్‌ను పిల్లలకు నేర్పడం ద్వారా భవిష్యత్తులో వారు ఆయా రంగాల్లో మరింత ప్రావీణ్యం సాధించడానికి తోడ్పడుతుందని అన్నారు. ఇప్పటివరకు ఐఐటి కాన్సెప్ట్‌లో విద్యాబోధన నిర్వహించామని, తద్వారా అత్యుత్తమ ఫలితాలు కూడా సాధించామని అన్నారు. ఇకనుంచి డిజిటల్ ఎడ్యుకేషన్, కోడింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చి శిక్షణ ఇవ్వటం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసే భారం తల్లిదండ్రులకు తగ్గుతుందని అన్నారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థి వరకు వారానికి రెండు క్లాసుల చొప్పున ప్రాక్టికల్, థియరీ క్లాసులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. తమ స్కూల్ నుంచి బయటికి వెళ్లే ప్రతి విద్యార్థి పైథాన్, జావా వంటి కోర్సులు నేర్చుకోవడంతోపాటు ప్రతి విద్యార్థి స్వతంత్రంగా యాప్‌లను తయారుచేసే స్థాయికి తీసుకెళ్లేలా ప్రత్యేకంగా శిక్షణ ప్రారంభించినట్లు ఆమె చెప్పారు. ఈ విద్యా సంవత్సరం కూడా పదో తరగతి ఫలితాల్లో మొత్తం 79 మందిలో 590కి పైగా ముగ్గురు విద్యార్థులు, 550 పైగా 27 మంది, 500కు పైగా 56 మంది మార్కులు సాధించి హెూలీఫెయిత్‌ను అగ్రగామి విద్యాసంస్థగా నిలిపారన్నారు. 593 మార్కులు సాధించిన కే యశ్వంత్ కుమార్, ఎన్ సాయి లిఖితలు అగ్రశ్రేణిలో నిలిచారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ఆమె అభినందనలు తెలిపారు.

మంచి ఫలితాలతో అగ్రస్థానం.. శ్రీ సాధన

ప్రజాశక్తి-అద్దంకి: సాధారణ తెలుగు మీడియం విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ ఇంటర్మీడియట్ విద్యాబోధనలో ముందున్నామని శ్రీ సాధన జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ బొడ్డు నాగార్జున అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంతంలో ఉన్న సాధారణ స్థాయి పైబడిన విద్యార్థులందరినీ విభిన్న ఆకర్షణలతో లాగేసుకోగా మిగిలిన సాధారణ విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు మాత్రమే తమలాంటి కాలేజీల్లో చదువుతున్నారని ఆయన అన్నారు. అయినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా అద్దంకిలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించడంలో ముందున్నామని అన్నారు. ఇంటర్మీడియట్ బోధిస్తూనే జేఈఈ మెయిన్స్, ఈసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని

నాగార్జున

తెలిపారు. సీనియర్ ఇంటర్లో 95 శాతం పైబడి ఉత్తీర్ణత సాధించగా జూనియర్ ఇంటర్లో 85 శాతం పైబడి ఉత్తీర్ణత సాధించామన్నారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపీసీ లో 983 అత్యధిక మార్కులు సాధించగా 900 పైబడి 13 మంది విద్యార్థులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్లో 470కి 459 మార్కులు అత్యధికంగా సాధించగా 450కి పైబడి ముగ్గురు, 400 పైబడి 40 మంది విద్యార్థులు సాధించారన్నారు. జేఈఈలో తమ విద్యార్థి రౌతు హరినాథ్ 90.78 పర్సంటైల్ సాధించారని, ఈసెట్లో పదివేల లోపు ర్యాంకులు ఇద్దరికీ వచ్చాయన్నారు. వారాంతపు పరీక్షలు స్టడీ అవర్స్ నిర్వహించడం ద్వారా మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు నాగార్జున తెలిపారు.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు.. ఆర్కిడ్స్

ప్రజాశక్తి-అద్దంకి: క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధిస్తున్నామని ఆర్కిడ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి కిరణ్‌బాబు అన్నారు. వ్యవసాయం, చేతివృత్తులు, చిరు వ్యాపారాల మీద ఆధారపడి నిరంతరం పరుగులు తీసే తల్లిదండ్రులు తమ పిల్లల గురించి ఆలోచించే స్థితిలో లేరని, కానీ వారి ఆశలను, ఆలోచనలను అర్థం చేసుకుంటూ వారి పిల్లలకు తగిన శ్రద్ధతో విద్యాబోధన అందించడంలో ముందున్నామని అన్నారు. విద్యా వ్యవస్థ కోవిడ్ ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కుదుటపడుతోందని అన్నారు. పదో తరగతి పరీక్షకు హాజరైన ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 పైగా మార్కులు వచ్చాయన్నారు. 570 మార్కులు ఇద్దరికీ రాగా 550 పైబడి మరో ఇద్దరికి వచ్చాయన్నారు 500కు పైబడి 11 మంది విద్యార్థులు సాధించారన్నారు. మొత్తం విద్యార్థులలో సగటు 480 మార్కులు వచ్చినట్లు అంచనావేసి చెప్పారు. 6 నుంచి 9వ తరగతి వరకు అదనంగా ఐఐటి ప్రోగ్రాంలో శిక్షణ ఇస్తున్నట్లు కిరణ్‌బాబు తెలిపారు.

లాజర్ ఆశయాలను సాధిద్దాం: సిపిఎం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రేపల్లె ప్రాంతంలో వ్యవసాయ కూలిరేట్ల పెంపు కోసం పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి కామ్రేడ్ గొర్రుముచ్చు లాజర్ ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి పిలుపునిచ్చారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని అక్కివారిపాలెం గ్రామంలో లాజర్ సంస్మరణ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన లాజర్ స్థూపాన్ని రమాదేవి ఆవిష్కరించగా స్థూపం వద్ద ఏర్పాటు చేసిన జెండాను బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ఆవిష్కరించారు. అలాగే స్థూపం వద్ద గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ స్తూపం ఆవిష్కరణకు గ్రామస్థులు పెద్ద ఎత్తున ఎర్ర జెండాలతో ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ లాజర్ పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేశారని కొనియాడారు. తన కుమారుడు సుధాకర్‌ను పార్టీకి అప్పగించి పార్టీలో శాశ్వత సభ్యునిగా ప్రజాసేవకు అంకితం చేశారని అన్నారు. కుటుంబ పోషణే కష్టంగా ఉండే పార్టీ సభ్యునికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేసేందుకు ముందుకు రావటమే కాక ఆయన అల్లుడు, కుమారుడిని నిత్యం ప్రజా పోరాటాలకు ప్రోత్సహించే వాడని, అలాంటి వ్యక్తి లేకపోవటం పార్టీకి తీరని లోటని అన్నారు. అలాగే గంగయ్య, పాశం రామారావులు లాజర్ వ్యక్తిత్వంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి అగస్టిన్, నాగ మల్లేశ్వరరావు, నాగరాజు బిఎల్‌కె ప్రసాద్, వెంకట్రామయ్య, మురుగుడు సత్యనారాయణ, మరియు బాపట్ల, గుంటూరు జిల్లాల ప్రజాసంఘాల నాయకులు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి, లాజరు స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

స్థూపం వద్దకు ప్రదర్శనగా బయల్దేరిన సిపిఎం శ్రేణులు

రథయాత్రను జయప్రదం చేయండి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

భావితరాల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించేందుకు, అసమర్థ అరాచక పాలనపై ప్రజలను చైతన్యం చేసేందుకు నేటి నుంచి పర్చూరు నియోజకవర్గంలో చేపడుతున్న రథయాత్రను జయప్రదం చేయాలని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం మీడియాతో ఏలూరి మాట్లాడుతూ.. వైసిపి అసమర్థ పాలనతో విసిగిపోయిన ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా చేపడుతున్న చైతన్య రథయాత్రతో ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించేందుకు సాగుతున్న యాత్రకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని ఏలూరి పిలుపునిచ్చారు.

మందులు అందజేస్తున్న తాళ్లూరి రామాంజనేయులు

కిమ్స్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలు వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం మండల పరిధిలోని బొల్లాపల్లి గ్రంథాలయ ఆవరణలో వైద్య శిబిర సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు, అద్దంకి ఏరియా పిఆర్ఓ పి కాలేషావలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి కిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ బైపనేని రామాంజనేయులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 15 మందిని ఒంగోలు కిమ్స్ వైద్యశాలకు మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో బొల్లాపల్లి పరిసర ప్రాంత ప్రజలు కిమ్స్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

పోటీ పరీక్షలతో విద్యా ప్రమాణాలు మెరుగు

ప్రజాశక్తి-పంగులూరు

పోటీ పరీక్షల వలన విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగవుతాయని, చందలూరు కెనరా బ్యాంక్ మేనేజర్ దాసరి అనిల్ కుమార్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్విజ్ ఫర్ చిల్డ్రన్ పోటీలు బుధవారం పంగులూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని హైస్కూల్ విద్యార్థులకు జరిగాయి. ఈ పోటీలలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పాల్గొనగా, పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉన్నం అఖిల్ కుమార్, రాయని సాంబశివ ప్రథమ స్థానం సాధించగా, బూదవాడ విద్యార్థులు భవనం శివాని, దివ్యలు ద్వితీయ స్థానం సాధించారు. కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫణిదపు యశ్వంత్, యశస్వినిలు తృతీయ స్థానం సాధించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి, ఉపాధ్యాయులు రామకోటిరెడ్డి తదితరులు బహుమతులు అందించారు.

రైతులు సాగు హక్కు పత్రం పొందాలి

రుణమేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-సంతమాగులూరు

ఈ నెల 20, 21వ తేదీలలో, మండలంలోని అన్ని గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న గ్రూపు సభ్యులకు, నిరుద్యోగ యువకులకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రుణమేళాకు విశేష స్పందన లభించిందని ఎంపీడీవో జి లక్ష్మీదేవి తెలిపారు. ఈ రుణమేళాలో 1,450 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అందిన దరఖాస్తులన్నిటినీ డేటా చేయించి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, బాపట్ల వారికి పంపుతామని తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు సహకారం అందిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని దుద్దుకూరు గ్రామ వికాస్ ప్రతినిధి, ఎన్నారై రాయిని సుబ్బరామయ్య అన్నారు. ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరు ఆచార్య రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన ప్రేమలత, వైష్ణవి, ఆయేషా, అమూల్య, మోహన్, విజయలక్ష్మి, ఆరీఫుల్లా, లక్ష్మీ ప్రగతి, మహేష్, శిలువరాజు, భవానీలను మండల విద్యాశాఖాధికారి ఎంవి సత్యనారాయణ, ఏ శ్రీనివాసరావులు మెమోంటో అందజేసి అభినందించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె ఈశ్వరవాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణం మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితురాలు మద్దాల శ్రీలక్ష్మికి అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. సురేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సహకారం అందించాలనే లక్ష్యంతో అఖండ స్వచ్ఛంద సంస్థను స్థాపించామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు జివిఎల్ మోహన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, కార్యదర్శి పొట్లూరి బాలకృష్ణ, బజారు సుబ్బారావు, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయ ప్రసాద్, కాగిత కోటేశ్వరరావు, శ్యామ్, రామకృష్ణ పండిట్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై అభ్యంతరం

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పరణం బాలాజీరావునాయుడు పార్కులో విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటుపై అభ్యంతరం వ్యక్తం అయింది. బుధవారం ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, విద్యుత్ ఎడిఇ శ్రీనివాసరావు, టౌన్ ఎఇ ఎం అరుణ పార్కును పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గురించి అభ్యంతరం వ్యక్తం చేసిన వారిని పిలిచి మాట్లాడారు. విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఎట్టి పరిస్థితిలో ఇక్కడ పెట్టడానికి లేదని గతంలో గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశామన్నారు. అభ్యంతరం వ్యక్తం చేసిన వారికి నోటీసు ఇచ్చి లిఖితపూర్వకంగా అభ్యంతరాన్ని తెలుసుకొందామని ఎంపిడిఒ సూచించారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక బిబిహెచ్ డిగ్రీ కళాశాలలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని బుధవారం ఎస్ఐ జి సురేష్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో టోర్నమెంట్ జరుపుకోవాలని సూచించారు. పండుగ దాకా జరిగే పోటీల ద్వారా మంచి నడవడికను అలవరుచుకోవాలన్నారు. ముందుగా షరీఫ్ ఫ్రెండ్స్ ఎస్ఐని శాలువాతో సత్కరించి బొకే అందించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి క్రీడా మైదానంలోకి అడుగు పెట్టారు. ఎస్ఐ బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభించారు. తదుపరి క్రీడాకారులను కరచాలనంతో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, మనోజ్, అందే కృష్ణ, మాజీ సర్పంచ్ శ్యామేల్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బాపట్ల

రైతులు పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహన కలిగి ఉండాలని బాపట్ల జిల్లా రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఎం విజయనిర్మల రైతులకు సూచించారు. బుధవారం బాపట్ల మండలం అప్పికట్ల ,పూండ్ల గ్రామాల రైతులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్‌సి కార్డు తీసుకోవాలన్నారు. దీనిపై భూమి యజమానులు ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కౌలు రైతు కార్డు పంటకు హక్కు కల్పించడమే తప్ప భూమిపై కౌలు రైతుకు ఏ విధమైన హక్కు ఉండదన్నారు. కౌలు రైతు కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రైతులకు సెంటు భూమి లేకపోయినా రైతు భరోసా పథకం రాయితీలు పొందవచ్చన్నారు. అర్హులైన రైతులు రైతు భరోసా కేంద్రాలు వీఆర్వోల ద్వారా ఈ కార్డులు పొందవచ్చన్నారు. కౌలు రైతులు తాము సాగు చేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. పంట అమ్ముకోవాలన్నా, ప్రకృతి వైపరీత్యాలకు, పంట నష్టానికి పరిహారం లభిస్తుందన్నారు. సున్నా వడ్డీ రుణాలకు సైతం కౌలు రైతు కార్డు ఉపయోగపడుతుందన్నారు. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు తీసుకునేందుకు కౌలు కార్డు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బాపట్ల ఏడిఏ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ఆర్ చంద్రశేఖర్, డాట్ సెంటర్ శాస్త్రవేత్త సురేఖ, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ టి వెంకటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిదుర్గ, పి సుధీర్ రైతులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం మండలం సంగుపలెం కోడూరు, చందోలు రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ సమిష్టిగా సాగుదారులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు షేక్ బాజీ పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ శాఖ వారి సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిన సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల డైరెక్టర్ హుస్సేన్, చందోల్-2 ఎంపీటీసీ, గ్రామ రెవెన్యూ అధికారులు పి అమానుల్లాఖాన్, ఎన్ అరుణ ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ సుదర్శన్‌రావు, శేషమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సలీం బేగ్, గ్రామ వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, గుడారు శివతేజస్విని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాపట్ల మండలంలో సాగు హక్కు పత్రాన్ని రైతుకు అందిస్తున్న వ్యవసాయ అధికారులు

నగరం: మండలంలోని నగరం, ధూళిపుడి సౌత్, అద్దంకివారిపాలెం గ్రామాల్లో ఆర్‌బికె పరిధిలోని కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలపై (సిసిఆర్సి) అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి రమేష్ బాబు మాట్లాడుతూ భూ యజమానులకు నష్టం వాటిల్లకుండా కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలను జారీ చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. పంట సాగుదారుల హక్కు పత్రాల చట్టం 2019 నుంచి అమలులోకి వచ్చిందని, కావున కౌలు చేసుకొనే ప్రతి రైతు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డు తీసుకోవాలని సూచించారు. ఇలా తీసుకున్న రైతులందరికీ నిబంధనల ప్రకారం రైతు భరోసా పథకం, రాయితీపై విత్తనాలు, పంట రుణాలు, సున్నవడ్డీ రాయితీ, ఇన్ పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా, కనీస మద్దతు ధర వంటి ప్రయోజనాలు అన్ని ఈ కార్డు తీసుకోవటం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె నాగ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు నగరం సర్పంచ్ ఇంకొల్లు రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, గ్రామ వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: కౌలు రైతు గుర్తింపు కార్డుల ద్వారా కౌలు రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, కౌలు రైతు కార్డులు పొంది వాటిని కౌలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్ సూచించారు. మంగళవారం రాంబట్లపాలెం గ్రామంలో కౌలు రైతులతో పంట సాగుదారుల హక్కు పత్రాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌలు రైతు కార్డుల నమోదు ద్వారా కౌలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ఇన్ పుట్ సబ్సిడీ, వేసిన పంటకు ఈ క్రాపు నమోదు ద్వారా కౌలు రైతుల అకౌంట్లోనే అమ్మిన డబ్బు పడేవిధంగా చేసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ గంగాధర్ తెలిపారు. అదేవిధంగా అర్హులైన బీసీ ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు రైతు భరోసా కూడా వర్తిస్తుందని తెలిపారు. నమోదుకు ఆయా గ్రామ సచివాలయాల గ్రామ రెవెన్యూ అధికారిని, రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని కోరారు.

సంతమాగులూరు: మండలంలో అన్ని గ్రామాలలో నివసించే కౌలు రైతులను గుర్తించాలని తహశీల్దారు టీ ప్రశాంతి, విఆర్‌ఓలను ఆదేశించారు. ఈ ఏడాది 1,610 మంది కౌలు రైతులను గుర్తించాల్సి ఉండగా ఇప్పటికే 207 కౌలు రైతులను గుర్తించామన్నారు. జూలై 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో, అర్హులైన కౌలు రైతులకు అక్కడికక్కడే గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు. వీఆర్వోలు ఈలోగా కౌలు రైతుల వివరాలను సేకరించాలని ఆమె తెలిపారు.

గొర్రెలకు నట్టల నివారణ మందు వేస్తున్న పశు వైద్యులు కాటూరి తిరుమల తేజ

పశు బీమా.. పోషకులకు వరం

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

వైఎస్ఆర్ పశు భీమా పశు పోషకులకు వరమని మంతెనవారిపాలెం పశు వైద్యురాలు కాటూరి తిరుమల తేజ అన్నారు. ఈ పథకం ద్వారా విపత్కర పరిస్థితుల్లో పశువులు చనిపోతే చనిపోయిన గేదెలకు బీమా వర్తిస్తుందని అన్నారు. మేలు జాతి పశువులకు రూ.30 వేలు, నాటు పశువులకు రూ.15 వేలు, రెండు సంవత్సరాలు పైబడి నాటు ఎద్దులు, దున్నలకు రూ.15 వేలు, ఒకటిన్నర సంవత్సరం పైబడిన మేలు జాతి ఎద్దులు, దున్నలకు రూ.30 వేలు, ఆరు నెలలపై వయసు గల గొర్రెలకు, మేకలకు, పందులకు రూ.6 వేలు వస్తాయని అన్నారు. ఈ పథకానికి ప్రీమియం ఒక్కో గొర్రెకు, మేకకు దారిద్ర్య రేఖకు దిగువ వారు సంవత్సరానికి 80శాతం సబ్సిడీ పోను 36 రూపాయలు, ఒక్కో గేదెకు 384 రూపాయలు, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు ఒక్కో పశువుకు రూ.960, ఒక్కో గొర్రెకు రూ.90 చెల్లించాలని అన్నారు. పశువు మరణించిన 24 గంటల లోపు 1962కి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని అన్నారు. అనంతరం గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. గొర్రెల కాపరులకు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులో జరిగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ కోరారు. పర్చూరు నియోజకవర్గంలో గురువారం బస్సు యాత్ర ఉంటుందన్నారు. కారంచేడు వద్ద బస్సు యాత్రకు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పర్చూరులో నిరుపయోగంగా ఉన్న క్రీడా వికాస కేంద్రం వద్ద సెల్ఫీ, వై జంక్షన్ వద్ద ఆంజనేయస్వామికి పూజలు, భోజన విరామం తర్వాత అసంపూర్తిగా ఉన్న పర్చూరు వాగుపై అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలించి నూతలపాడు గ్రామానికి చేరుకుంటారన్నారు. సాయంత్రం 5 గంటలకు రచ్చబండ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాత్రికి నూతలపాడులోనే బస చేస్తారన్నారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

అర్హులైన వారికి బ్యాంకు రుణాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-పంగులూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకు రుణాలు అందించాలని, పంగులూరు ఎంపీడీవో రామాంజనేయులు కోరారు. పంగులూరులోని వెలుగు కార్యాలయంలో బుధవారం జరిగిన క్రెడిట్ క్యాంపు కార్యక్రమంలో ఎంపీడీవో రామాంజనేయులు మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పీఎం ఈజిపి, జగనన్న బడుగు వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు, బ్యాంక్ అధికారులు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న ఈ పథకాలను సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఏపీఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ, 8 గ్రామాలకు క్రెడిట్ క్యాంపు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు మేనేజర్లు లబ్ధిదారులు అందించిన దరఖాస్తులను పరిశీలించారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో రామాంజనేయులు

అనుకూలమా.. ఆలస్యం దేనికి..

- హడావుడిగా ఉద్యోగోన్నతి
- విద్యుత్ శాఖలో ఇదీ సంగతి

ప్రజాశక్తి-మార్కాపురం

అనుకూలమా.. ఇక ఆలస్యం దేనికి..అన్నట్లుగా మార్కాపురం సబ్ డివిజన్ విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వ్యవహరిస్తున్నారు. ఆయన తీరు చర్చగా మారింది. ఇటీవల కొద్ది రోజుల క్రితమే నిర్వహిస్తున్న ఉద్యోగోన్నతుల విషయంలో ఆయన ప్రేమను ఒలకబోసినట్లుగా ఆశాఖ ఉద్యోగులు చెప్పుకుంటున్నారు. అక్కడి సిబ్బందిలో అనుకూలమైన వారికి ఓ విధంగా... కానివారి పట్ల మరో విధంగా వ్యవరించడం చర్చగా మారింది.

విద్యుత్ శాఖలో ఉద్యోగోన్నతి విషయాన్ని పరిశీలించేందుకు ఓ కమిటి ఉంటుంది. దాన్నే డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) అంటారు. ఆ కమిటీకి సబ్ డివిజన్ పరిధిలో సబ్ డివిజన్ ముఖ్య అధికారి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఏది ఏమైనా నిబంధనలు తప్పక పాటించాలి. రిటైర్డ్ అయిన వారి స్థానంలో, చనిపోయిన

వారి స్థానంలో ఉద్యోగోన్నతి కల్పించే క్రమంలో కమిటీలో చర్చించి అర్హత కలిగిన వారికి మాత్రమే ఇవ్వాల్సి ఉంది.

తాజాగా ఓ వ్యక్తికి ఉద్యోగోన్నతి రాత్రికి రాత్రే హడావుడిగా ఇచ్చారు. పదోన్నతి ఇవ్వాల్సిందే.. అయితే నిబంధనలు పాటించాలి. దానికి అవసరమైన సమయం తీసు కోవాలి. తగిన పత్రాలు సమర్పించాలి. అవేమీ లేకుండా ముఖ్య అధికారికి అనుకూలమైన వ్యక్తి కావడంతో కమిటీ చైర్మన్ హోదాలో వెంటనే ఉద్యోగోన్నతి కల్పించారు.

ఈ నెల 15న అర్థవీడు మండలంలో లైన్ ఇన్‌స్పెక్టర్ మృతిచెందాడు. ఆయన స్థానంలో సీనియర్ లైన్‌మెన్‌కు లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతికి అవకాశం ఏర్పడింది. చనిపోయిన లైన్ ఇన్‌స్పెక్టర్ మరణ ధ్రువీకరణ పత్రం కూడా జారీ కాలేదు. చనిపోయిన లైన్‌ఇన్‌స్పెక్టర్ మృతదేహానికి అంత్యక్రియలు కూడా జరగలేదు. ఇంతలోనే ఎలాగూ లైన్‌ఇన్‌స్పెక్టర్ మరణించాడని వాళ్లకు వాళ్లే నిర్ధారించుకుని పెద్దారవీడులో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఉద్యోగికి లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతిక కల్పించారు. అక్కడ ఎఎల్‌ఎంగా పనిచేస్తున్న ఉద్యోగికి లైన్‌మెన్‌గా కూడా పదోన్నతి కల్పించడం విమర్శలకు తావిచ్చింది. వాస్తవానికి ఉద్యోగి ఎవరైనా చనిపోతే... ఆ కుటుంబ సభ్యుల నుంచి మరణ ధృవీకరణ పత్రం అందాలి. ఆ తరువాతనే కారుణ్య నియామకం లేదా ఆ స్థానంలో మరొకరికి అవకాశం కల్పించాల్సి ఉంది. ఇక్కడి విద్యుత్ శాఖలో అవేమీ పట్టవన్నట్లుగా వ్యవహరించడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అనుకూలమైన వారికి ఓ విధంగా ... అనుకూలంగా లేని వారికి మరో విధంగా చేయడం ఏమిటని ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.

మాకినేని వెంకటేశ్వర్లు అంత్యక్రియలు

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని ఆముదాలపల్లి మాజీ మునసబు, పొదిలి మాజీ ఎంపిపి మాకినేని నారాయణరావు తండ్రి వెంకటేశ్వర్లు అంత్యక్రియలు కాటూరివారిపాలెంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని పలువురు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో విజం వెంగయ్య చౌదరి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, కెకెమిట్ల మాజీ జడ్‌పిటిసి, వైస్ ఎపిపి మెట్టు వెంకటరెడ్డి, పొదిలి నీటి సాధన సమితి నాయకులు మాకినేని వెంకట రమణయ్య, కోటేశ్వరరావు టిడిపి, వైసిపి నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఆలయానికి ఆభరణాలు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని భావనారుషి దేవస్థానానికి దాత నారాయణ సుబ్బారావు రూ.2లక్షల విలువైన ఆభరణాలను బుధవారం బ వ హూ క రిం చా రు. నారాయణ సుబ్బాయమ్మ జ్ఞాపకార్థం సుబ్బారావు ఆయన కుమారుడు వెంకట ప్రసాదబాబు, అనురాధ దంపతులు ఆభరణాలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొత్రపు రాఘవరావు, నలమోలు హరిప్రసాద రావు, మర్రి లక్ష్మినారాయణ,ఒడిశా సుబ్బారావు, దొంతు వెంకటరావు,వాసి వెంకటేశ్వర్లు, పొత్తూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

ప్రజాశక్తి-పొదిలి

కారు, బైకును ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గురవాయ పాలెం గ్రామం వద్ద మూసి బ్రిడ్జిపై బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తాళ్లూరు మండలం శివరాంపురం గ్రామానికి చెందిన దంపతులు కోటయ్య లక్ష్మి గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

మద్దిపాడు : మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు దాతల సహకారంతో సైకిళు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ కళ్యాణి తెలిపారు. ప్రకాశం గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ ఫోరం-22, బొమ్మిరెడ్డి నరేంద్ర -6, కంది వెంకట శేషారెడ్డి-1, యనముల రామిరెడ్డి-1 ఒకటి కలిపి మొత్తం 30 సైకిళ్లు దాతలు పాఠశాలకు అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు రాబట్టాలి

- అత్యున్నత ప్రమాణాలతో బోధన అందించాలి
- కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు రాబట్టేలా అత్యున్నత ప్రమాణాలతో కూడిన బోధన అందించాలని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలు, ఎపి మోడల్ స్కూళ్లు, హైస్కూల్ ప్లస్, కెజిబివి, ఎపి సోషల్ వెల్ఫేర్, ఎపి ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలోని 78 కళాశాలల ప్రిన్సిపాళ్లతో ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ బుధవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ 2023-24 విద్యా సంవత్సరంలో 80 శాతానికి తగ్గకుండా ఉత్తీర్ణత రాబట్టాలన్నారు. ఇందు కోసం ఇప్పటి నుంచే దష్టి పెట్టాలన్నారు. ప్రవేశాలు పూర్తి కాగానే బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల స్థాయిని గుర్తించాలన్నారు. టెస్ట్ ఆధారంగా ప్రతి విద్యార్థికి అవసరమైన రీతిలో బోధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని, ప్రమాణాలతో కూడిన బోధన అందించాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ బోధించాల్సిన అంశాలతో కూడిన లెసన్ ప్లాన్ డైరీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోధన తీరును పర్యవేక్షించడానికి అన్ని యాజమాన్యాలతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బోధనా సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లు తన దష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతినెలా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, చర్చించిన అంశాలతో కూడిన నివేదికను తనకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఐఒ సైమన్ విక్టర్, డిఇఒ ఎస్‌వి.సుబ్బారావు, పాఠశాల విద్య సహాయ సంచాలకులు వాణీ సురేఖ, సంక్షేమ కళాశాలల జిల్లా కో ఆర్డినేటర్ డి.జయ, కెజిబివి కో ఆర్డినేటర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

రజక పంఘం నాయకుడు ఆవులమంద వెంకటయ్యకు సతీవియోగం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సిపిఎం కొప్పోలు శాఖ సభ్యుడు, రజక సంఘం నాయకుడు ఆవులమంద వెంకటయ్యకు సతీవియోగం కలిగింది. ఆయన భార్య అంజమ్మ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. అంజమ్మ మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జివి. రమేష్, సిపిఎం కొప్పోలు శాఖ సభ్యులు ఆదినారాయణ, వై.శ్రీనిసరావు, ఎస్. హనుమంతరావు, ఎం. వెంకటరావు, సిఐటియు నాయకులు జి. శ్రీనివాసరావు, పి. శ్రీనివారావు, కొప్పోలు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్టు సభ్యులు బొడపాటి రాఘవరావు, టిడిపి నాయకుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపారు.

అంజమ్మ (ఫైల్)

బీమా నమోదును పూర్తి చేయాలి

ప్రజాశక్తి-పొదిలి

పశుబీమా నమోదును త్వరగా పూర్తి చేయాలని పశు సంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరక్టర్ బేబీరాణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొదిలి, కెకెమిట్ల, మర్రిపూడి మండలాలకు చెందిన పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందితో వైఎస్ఆర్ పశు బీమా పథకంపై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన సిబ్బంది ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికే ఆలస్యంగా వస్తే మీరు ఏ విధంగా పనిచేస్తున్నారో అర్థం అవుతుందని మండిపడ్డారు. పని తీరు మార్చుకుని రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఎడిఎ వేణు, మూడు మండలాల వశు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన డీలర్లకు అవగాహన

ప్రజాశక్తి -రాచర్ల

రాచర్ల-1 రైతు భరోసా కేంద్రంలో మండల పరిధిలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల డీలర్లకు ఎరువుల చట్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డిబాలాజీ నాయక్ మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల నిల్వాలు, లైసెన్సుల వివరాలు తప్పనిసరిగా బోర్డుపై నమోదు చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఎరువులు ఎక్కువ ధరకు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువులు,య పురుగుమందుల డీలర్ల అసోసియేషన్ మండల ప్రెసిడెంట్ జి. రంగస్వామి రెడ్డి, బి.కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మద్దిపాడు

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో క్షయవ్యాధి నివారణపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆనంద మహన్ రావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ అయిన తరువాత ఆరు మాసాలు చికిత్స తీసుకొంటే పూర్తిగా నయవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ, తహశీల్దారు, ఎంపిడిఒ, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

విఒఎలకు అవగాహన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని వద్దిమడుగు గ్రామంలో వ్యవసాయ సహాయకులకు మట్టి నమూనాల సేకరణపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ ప్రసన్న రంగలక్ష్మి మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని పరిశీలిస్తున్న పిసి కేశవరావు

పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అద్దంకి వారి వీధిలో రంగబాబు నివాసం వద్ద విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది.రంగబాబు గృహం గోడలోపల విద్యుత్ స్తంభం ఉంది. బాధితులు సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఎప్పుడు ఏప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని బాధితులు ఆందోళన చెందుతున్నారు. సిపిఎం కనిగిరి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పిసి. కేశవరావు విద్యుత్ స్తంభాన్ని బుధవారం పరిశీలించారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : పీడీ

ప్రజాశక్తి-కనిగిరి

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డిఆర్‌డిఎ పీడీ బాబూరావు వెలుగు సిబ్బందిని హెచ్చరించారు. స్థానిక షాదీఖానా లో కనిగిరి క్లస్టర్ పరిధిలోని ఆరుమండలాల వెలుగు సిబ్బంది,విఓఎలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ లక్ష్యం మేరకు రుణాల పంపిణీ, రికవరీ ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలను డ్వాక్రా మహిళాసంఘాల మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎసి కళ్యాణ్, డిపిఎం ఫైనాన్స్ డిపిఎం నరసింహారావు, హర్షవర్ధన్, కృపారావు, సుబ్బారావు, శేషు, ఎపిఎం జీవరత్నం,జి.శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, ఇందిరా,రజనీ పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-దర్శి

ఐదేళ్లు నిండిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ సచివాలయ జిల్లా కోఆర్డినేటరు కిరణ్‌కుమార్ తెలిపారు. మండలం లోని పొతకమూరు అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ భారతి ఆధ్వర్యంలో చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చందలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు డాక్టర్ కిర్మణయి కలిసి పాపిరెడ్డిపాలెంలో ఇంటింటికీ తిరిగి గర్భిణులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, సూపర్‌వైజరు అనూరాధ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వాలంటీర్లకు అవగాహన

ప్రజాశక్తి-కొండపి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీల అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించాలని ఎంపిడిఒ రమణమూర్తి తెలిపారు. మండల పరిధిలోని నెన్నూరుపాడు, మూగచింతల, కె.ఉప్పలపాడు, పెదకండ్లగుంట, చోడవరం, అనకర్లపూడి, వెన్నూరు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు, సిబ్బందికి జగనన్న సురక్ష పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి వేణు , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అధికారుల అక్రమాలు

- బోగస్ మస్టర్లతో నగదు స్వాహా
- కూలీల నుంచి వారానికి రూ. 300 వసూలు
- ఫీల్డ్ అసిస్టెంట్లతో అధికారుల కుమక్కు

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలంలో ఉపాధి హామీ చట్టం అక్రమార్కులకు వరంగా మారింది. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు కలిసి భారీ అవినీతికి పాల్పడు తున్నారు. మండల పరిధిలోని కుందంపల్లిలో అక్రమాలు తారా స్థాయిలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత ఐదు వారాలుగా కూలీలు పనులకు హాజరు కాకపోయినా ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీల నుంచి వారానికి రూ. 600 వసూలు చేసి ఒక్కొక్కరికి రూ. 1,200 వేతనం చెల్లించినట్లు సమాచారం.

రూ. 300 చెల్లించకుంటే..

ఉపాధి పనులకు హాజరైన కూలీలు వారానికి రూ. 300 చెల్లించకుంటే వారికి తక్కువ మొత్తంలో వేతనం వేస్తున్నారు. అదే రూ. 300 చెల్లించిన వారికి రూ. 1,200 తగ్గకుండా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్లు తీసుకుంటూ తమకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నారు. గామాల్లో అరకొరగా పనులు చేసి కొలతలు తీసి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ కలిసి ఎక్కువ బిల్లులు చెల్లించి కూలీల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.

గ్రామాల్లో లేని వారికి..

గ్రామాల్లో లేని వారికి, కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు, బెంగళూరు, కర్ణాటక, గుంటూరు, విజయవాడ పట్టణాల్లో ఉద్యోగం చేస్తున్న వారు ఇక్కడ ఉపాధి పనులు చేస్తున్నట్లు చూపి బిల్లులు చెల్లించారు. స్థానికంగా ఉండే కాలేజీ విద్యార్థులకు సింగిల్ జాబ్ కార్డులు సష్టించి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి చేసిన ఉపాధి పనులను బిల్లుల చెల్లింపులపై విచారణ జరిపితే అవినీతి వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - మార్కాపురం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునిన మార్కాపురం మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు స్థానిక వెంకచ్చమ్మ ఆలయంలో మోగా నిర్వహించారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కష్ణ చైతన్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. జార్జి ఫార్మసీ కళాశాలలో కళాశాల సెక్రటర డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. **సిఎస్ పురం రూరల్ :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చునని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని శీలంవారి పల్లిలోనున్న కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర బాబు, మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ పల్లవి నవ్య, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని నిడమానూరు ,ఈదుమూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడకలు నిర్వహించారు. ఆయా కార్యక్ర మాల్లో నిడమానూరు హైస్కూల్ ఎన్‌సిసి అధికారి వెంకటప్పయ్య, వివేకానంద సేవాసమితి అధ్యక్షులు కామిశెట్టి శంకరరావు, ఎన్‌సిసి విద్యార్థులు ఈదుమూడి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. శంకరరావు ,సైన్స్‌ఉపాధ్యాయురాలు కాకి స్వర్ణలత, స్కూల్ కమిటీ చైర్మన్ విజయకుమార్ పాల్గొన్నారు. **కొమరోలు :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అఖిల భారత స్కూల్ క్విజ్-2023 పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. మండల పరిధిలోని రాజుపాలెం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులు ద్వితీయ స్థానం, తాటిచెర్లమోటు విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆవిద్యార్థులను అభినందించారు. **దర్శి :** యోగాతో ఆరోగ్యంగా ఉండవచ్చునని సీనియర్ జడ్జి జివిఎల్‌వి ప్రసాద్, జూనియర్ సివిల్ జడ్జి జివిఎల్ సరస్వతి తెలిపారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా కోర్టులో న్యాయవాదులు, ఉద్యోగస్తులు యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఉపాధ్యాయ ులు పాల్గొన్నారు. **టంగుటూరు :** ధ్యానం తోనే ఏకాగ్రత పెరగడం, నియంత్రణ శక్తి పెరిగి దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టవచ్చునని ఒంగోలు పతంజలి యోగా కేంద్ర గురువు ప్రసాదరావు తెలిపారు. స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ ర్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, ఎఒ రమణబాబు, కళాశాల ఎన్‌సిసిఎల్‌టి పథ్వీ, ఎన్‌ఎస్-ఎస్ కో ఆర్డినేటర్ పరమేష్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **కనిగిరి:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకొని హైకోర్టు న్యాయసేవాధికారసంస్థ ఆదేశాల మేరకు స్థానిక కోర్టు ఆవరణలో యోగా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.భరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కోర్టు సూపరింటెండెంట్ నాగయ్య, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. **చీమకుర్తి :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,చైతన్య పాఠశాలలో వెల్లంపల్లి రంగారావు ఆధ్వర్యంలో యోగాడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్,ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగయ్య, ఐసిటి కంప్యూటర్ ప్రతినిధి డి. నాగరాజు,యోగ శిక్షణ ప్రతినిధి వెల్లంపల్లి రంగారావు పాల్గొన్నారు. **తర్లుపాడు :** తర్లుపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా అక్షరాల రూపంలో మానవ చిత్రాన్ని నిర్మించారు. అనంతరం విద్యార్థుల సౌకర్యార్థం వాలీబాల్, వాలీబాల్‌నెట్స్, బాల్‌డ్మింటన్ సామగ్రి కోసం ఇందిరా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ పాల్గొన్నారు.

కనిగిరిలో యోగా నిర్వహిస్తున్న దృశ్యం

దర్శిలో యోగా నిర్వహిస్తున్న దృశ్యం

అడవులదీవి కేసులో

తెనాలి కోర్టు సంచలన తీర్పు

యువతి ఆత్మహత్య, ప్రియుడి హత్య కేసులో 13 మందికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, రేపల్లె

సంచలనం రేకెత్తించిన నిజాంపట్నం మండలం, అడవులదీవి కేసులో తెనాలి కోర్టు బుధవారం సంచలన తీర్పు ఇచ్చింది. 2016 జూలై 18న అడవులదీవిలో ఇద్దరు యువకులను చెట్టుకు కట్టేసి కొట్టడంతో శ్రీసాయి అనే యువకుడు మృతి చెందాడు. ఈ కేసులో 13 మందికి జీవిత ఖైదు విధిస్తూ తెనాలి 11 వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి జి.మాలతి తీర్పు ఇచ్చారు. మొత్తం 21 మంది నిందితుల్లో నలుగురు ఇప్పటికే మృతిచెందగా మరో నలుగురిని కేసులో నిర్దోషులుగా తేల్చి.. మిగతా 13 మందిని నిందితులుగా తేలుస్తూ.. వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. కేసు దర్యాప్తులో పాల్గొని ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న అప్పటి బాపట్ల డిఎస్‌పి మరియు ప్రస్తుత బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్‌ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

కేసు పూర్వాపరాలివీ..

నిజాంపట్నం మండలం అడవుల దీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవులు గ్రామం ముస్లిం కాలనీలో నివసించే జాస్మిన్ అనే యువతి, శ్రీసాయి అనే యువకుడు ప్రేమించుకున్నారు. వీరి ప్రేమపెళ్లికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో జాస్మిన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జాస్మిన్ మరణానికి ఆమె ప్రేమికుడు శ్రీ సాయి, అతని స్నేహితుడు

చెట్టుకు కట్టేసి కొట్టడంతో మృతిచెందిన శ్రీసాయి, గాయపడ్డ పవన్‌కుమార్ (ఫైల్)

పవన్‌కుమారే కారణమని భావించిన ముద్దాయిలు శ్రీసాయిని, పవన్‌కుమార్‌ని చెట్టుకి కట్టేసి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దాడిలో శ్రీసాయి మరణించగా పవన్ కుమార్ తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స అనంతరం కోలుకున్న పవన్ కుమార్ అడవుల దీవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి సిఐ పెంచలరెడ్డి కేసు నమోదు చేశారు. తదుపరి కేసు దర్యాప్తు చేసిన సిఐ పి.ఆంజనేయులు ఛార్జిషీటు దాఖలు చేశారు. అప్పటి బాపట్ల డిఎస్పీ, ప్రస్తుత బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేష్ కేసు దర్యాప్తును నిశితంగా పరిశీలిస్తూ కోర్టు ట్రైల్‌ను మోనిటరింగ్ చేశారు. కేసు పూర్వాపరాలను విచారించిన కోర్టు తీర్పు

మృతిచెందిన జాస్మిన్ (ఫైల్)

వెలువరించింది. నేరస్తులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందని, అంతే కాకుండా నేరం చేయాలనే వారికి కూడా భయం ఏర్పడుతుందనే ఉద్దేశంతో కోర్ట్ మోనిటరింగ్ వ్యవస్థ మీద దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఈసందర్భంగా తెలిపారు. రేపల్లె డిఎస్పీ టి. మురళీకృష్ణ పర్యవేక్షణలో రేపల్లె రూరల్ సిఐ శివశంకర్ సూచనలతో అడవుల దీవి పోలీసుస్టేషన్ ఎస్ఐ వెంకటరవి, గుంటూరు జిల్లా కోర్ట్ మోనిటరింగ్ టీం ఈశ్వరరావు మరియు కోర్టు కానిస్టేబుల్ గవాస్కర్ సాక్షుల ద్వారా సరైన పద్ధతిలో, నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సరైన సమయంలో కోర్టుకు హాజరుపరిచారు. పి.పి. డి. మోహన్‌రెడ్డి కోర్టులో వాదోపవాదాలు వినిపించి నిందితులపై మోపబడిన నేరాన్ని నిరూపించగా, తెనాలి 11వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి జి.మాలతి 13 మందిని నిందితులుగా తేలుస్తూ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

విఆర్ఓ కిడ్నాప్ కేసులో

నిందితులు అరెస్టు

చీరాల డీఎస్పీ ప్రసాదరావు వెల్లడి

ప్రజాశక్తి-చిన్నగంజాం

విఆర్వో కిడ్నాప్ కేసు జిల్లాలో తీవ్ర సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. మండలం లోని పెద్ద గంజాం విఆర్ఓ సుబ్రహ్మణ్యం కిడ్నాప్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు మరో ఇద్దరికోసం గాలింపు జరుపుతున్నట్టు చీరాల డీఎస్పీ ప్రసాదరావు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 31న మధ్యాహ్నం కడవ కుదురు గ్రామంలో పొలం కొలతలు ఉన్నాయని చెప్పి.. నిందితులు విఆర్వో సుబ్రహ్మణ్యంను కార్ లో ఎక్కించుకుని పొదిలి నుండి గిద్దలూరు వెళ్లే రహదారి లో ఉన్న అడవిలో బంధించి నగదును డిమాండ్ చేశారు. రూ.1,78,000ను సుబ్రహ్మణ్యం బంధువుల నుండి వసూలు చేశారు. నిందితులు పెదగంజాం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ విష్ణు నారాయణ, ఈపురుపాలెం కు చెందిన మద్దూరి ప్రసాదు, అనుభవం సాయి రియల్‌ఎస్టేట్ బ్రోకర్లుగా ఉన్నారు. గత సంవత్సరం నుండి రియల్ ఎస్టేట్ డిమాండ్ పడిపోవడంతో ఆర్థికంగా చితికిపోయారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ముగ్గురు సులువుగా డబ్బులు సంపాదించాలని దారులు వెతకడం మొదలుపెట్టారు. అందులో భాగంగా వారికి

మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాదరావు

పరిచయం ఉన్న విఆర్వో సుబ్రహ్మణ్యంను కిడ్నాప్ చేస్తే భయపడి ఎవరికీ చెప్పరని భావించి.. నేరచరిత ఉన్న చీరాలకు చెందిన మానుపాటి సాయిని కలిసి వివరాలు చెప్పారు. అదేవిధంగా ఈపురుపాలెంకు చెందిన పూండ్ల సాయి, గోర్బుని సాంబశివ, చిలకలూరిపేటకు చెందిన పంట వంశీ కృష్ణారెడ్డి, చీరాలకు చెందిన యారం సుమన్ సహకారంతో సుబ్రహ్మణ్యంను బంధించి హింసించి అతని బంధువులు ద్వారా రూ.1,78,000 వసూలు చేశారు. అనంతరం ఈ నెల నాలుగో తేది రాత్రి సంతనుతలపాడు బస్టాండ్‌లో సుబ్రహ్మణ్యంను నిందితులు వదిలివెళ్లగా 5వ తేది ఆయన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించినట్టు డీఎస్పీ చెప్పారు. ఇంకొల్లు సీఐ వి సూర్యనారాయణ పెదగంజాంలో ఆరుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని వారు ఉపయోగించిన రెండు కార్లు, 5000 నగదు స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ చెప్పారు. ముద్దాయిలను చీరాల కోర్టుకు హాజరు పరిచి తప్పించుకున్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చేపట్టినట్టు తెలిపారు. కేసును చేదించిన ఇంకొల్లు సిఐ సూర్యనారాయణ, చిన్నగంజాం ఎస్సై కె సురేష్ , కానిస్టేబుల్ బాల దేవరకొండ శీనును ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

వర్షంలోనూ టిడిపి బస్సు యాత్ర

రిక్షాపై ప్రయాణించిన ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర చీరాల ప్రాంతంలో జోరు వర్షంలో సైతం విజయవంతంగా సాగింది. రథయాత్రలో భాగంగా వచ్చిన బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఎమ్మెల్సీ అనురాధ, మాజీ ఎంపీ మాల్యాద్రి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, ఈపురుపాలెం నుండి ప్రారంభమైన బస్సు యాత్రలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు రథయాత్రకు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈపురిపాలెం ప్రాంతంలోని ఆటో నగర్ స్థలాన్ని మొదటిగా పరిశీలించి టిడిపి అధికారంలోకి వచ్చాక ఆ ప్రాంతంలో కార్మికులకు స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. మార్గం మధ్యలో సంవత్సరాలు తరబడి గుంతలమయంగా ఉన్న రోడ్ల వద్ద టీడీపీ నాయకులు సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించి ఫోటోలను దిగుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తూ ముందుకు సాగారు. అనంతరం చేనేతలతో

రిక్షాపై ప్రయాణిస్తున్న ఏలూరి

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఈపురిపాలెం లోని కళ్యాణమండపంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజన విరామ సమయంలో ఒక్కసారిగా వర్షం కురిసినప్పటికీ టిడిపి నాయకులు రథయాత్రను నిర్వహిస్తూ కేరళ మసీదు సెంటర్లో, చీరాల పెద్ద చర్చి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్లపై చేరిన వర్షపు నీటితో సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహించి వర్షపు నీటిలో రిక్షాపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలువురు టిడిపి నేతలు ప్రయాణిస్తూ చీరాల గడియార స్తంభం సెంటర్కు మార్గమధ్యలో టీ స్టాల్స్ ఇతర దుకాణాల వద్ద టీడీపీ మేనిఫెస్టోను పంపిణీ చేశారు. చేనేత వస్త్ర దారులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు. చీరాల నియోజకవర్గంలో ఎమ్ ఎమ్ కొండయ్యను గెలిపించాలని కోరారు. అనంతరం ముక్కోణపు పార్క్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీరామ్ మాల్యాద్రి, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, చీరాల ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య, పిల్లి మాణిక్యాలరావు, బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి వేగేసిన నరేంద్ర వర్మ, గుద్దంటి చంద్రమౌళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లల బస్సుల్లో లోపిస్తున్న భద్రత

- ధృవపత్రాలు లేకుండానే రోడ్లపైకి బడి బస్సులు
- ఫిట్‌నెస్ లేకుండానే తిరుగుతున్న వాహనాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యాసంవత్సరం ప్రారంభమైంది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల బస్సులు విద్యార్థులతో జోరుగా తిరుగుతున్నాయి. తమ పిల్లలు విద్యాభ్యాసం కోసం వెళ్ళి వచ్చేందుకు తల్లిదండ్రులు వేలాది రూపాయలు వారి రవాణా కోసం వెచ్చిస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు నడుపుతున్న బస్సులు ఎంత వరకు క్షేమం అనే విషయాల్లో పలు సందేహాలు తలెత్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం బస్సులు ఉన్నాయా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ యాజమాన్యాలపై రవాణాశాఖ అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా కాలం చెల్లిన, ఫిట్‌నెస్ లేని వాహనాలు విద్యార్థులతో రోడ్లపై తిరుగుతున్నాయి. నైపుణ్యం, తగిన శిక్షణ లేని డ్రైవర్లు రోడ్లపై అతి వేగంతో బస్సులు నడుపుతున్నారు. ప్రతి ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వారు నడుపుతున్న బస్సులకు సామర్థ్య ధృవపత్రాలు పొందాల్సి ఉంది. రవాణా శాఖ అధికారులు సదరు బస్సులను క్షుణంగా తనిఖీ చేయాల్సి ఉంది. బస్సు కండీషన్, టైర్లు, సిటింగ్, బీమా పత్రాలు అన్నీ

తనిఖీ చేయాలి. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వయంగా బస్సు, వ్యాన్‌లను నడిపి సామర్థ్య ధృవపత్రాన్ని ఇవ్వాలి. రవాణా శాఖ అధికారులకు తగిన ఫిట్‌నెస్ లేని వాహనాలను విద్యాసంస్థల వారు తిప్పితే కఠినచర్యలుంటాయని చెబుతున్నప్పటికీ పలు వాహనాలను తగిన ధృవపత్రాలు లేకుండానే నడుపుతున్నారు. రవాణా శాఖ అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లాలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన వాహనాలు 564 ఉన్నాయి. ఇందులో సుమారు 364 వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలిచ్చారు. ఇంకా 200 వాహనాలు ధృవపత్రాలు పొందలేదు. ఇటీవల జరిపిన తనిఖీల్లో 52 కేసులు నమోదు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

బడి బస్సు నిబంధనలివీ..

- బడి బస్సును అందరు గుర్తించేలా పసుపు రంగులో ఉండాలి.
- 'స్కూల్ బస్సు' అనే అక్షరాలు ఉండాలి.
- స్కూల్ పేరు, చిరునామా, ఫోన్ నెంబరు ఉండాలి.
- బీమా పత్రాలు ఉండాలి.
- అత్యవసర చికిత్సకు అవసరమైన ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి.
- పిల్లల రక్షణ కోసం తగిన శిక్షణ ఉన్న డ్రైవర్ ఉండాలి.
- ప్రతి బస్సులో సహాయకుడు ఉండాలి.
- బస్సు డ్రైవర్ 60 ఏళ్ళ లోపు వారై ఉండాలి.
- పిల్లలు బస్సు ఎక్కేందుకు వీలుగా తక్కువ ఎత్తులో మెట్లు ఉండాలి.
- బస్సు డోరు సురక్షితంగా ఉండేలా చూడాలి.
- బస్సులో పరిమితికి మించి పిల్లలను ఎక్కించరాదు.

అన్ని వాహనాలనూ తనిఖీ చేస్తున్నాం..

జిల్లా రవాణా శాఖాధికారి చంద్రశేఖరరెడ్డి

జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన వాహనాలు 564 ఉన్నాయి. అన్ని వాహనాలనూ తనిఖీ చేస్తున్నాం. ఇంకా జిల్లాలో బ్రేక్‌కు రావలసిన వాహనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉదయం పూట మాత్రమే తరగతులు జరుగుతున్నందున స్కూల్ బస్సుల యాజమాన్యాలకు కొంత సమయం ఇచ్చాం. చాలా వాహనాలు గ్యారేజీల్లోనే ఉన్నాయి. అవి బ్రేక్‌కు వచ్చాక పరీక్షలు జరిపి ధృవపత్రాలు ఇస్తాం. ఫిట్‌నెస్ లేకుండా, తగిన పత్రాలు లేకుండా తిరుగుతున్న 52 వాహనాలపై కేసులు నమోదు చేసి.. రూ.లక్షా 20 వేల వరకు జరిమానా విధించాం.

చైతన్య రథయాత్ర ప్రారంభం

- టిడిపి అధికారంలోకి రావటం ఖాయం
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని మాజీ మంత్రి, జిల్లా పరిశీలకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర బస్సు యాత్ర, రచ్చబండ, పల్లె నిద్ర కార్యక్రమం టిడిపి నాయకులు, కార్యకర్తల హర్షధ్వానాల నడుమ బుధవారం ఒంగోలు నియోజకవర్గంలో ప్రారంభమైంది. స్థానిక టిడిపి ఒంగోలు నియోజకవర్గ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద చైతన్య రథ యాత్రను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా తెలుగు దేశం పార్టీ నాయకులు భారీ సంఖ్యలో బైక్‌లతో రథయాత్రలో పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దామచర్ల జనార్ధనరావు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక నీలంపాలెం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దామచర్ల జనార్ధనరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు ముత్తన శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు బైక్ ర్యాలీ ముందు భాగంలో బుల్లెట్ నడుపుతూ పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో 165 స్థానాలలో టిడిపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చైతన్య రథయాత్ర కొనసాగుతుందని, వైసిపి ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు వివరించి చైతన్యపర్చటమే ప్రధాన ఉద్దేశమన్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ చైతన్య రథయాత్రను ఒంగోలు నియోజకవర్గంలో బుధవారం ప్రారంభించామన్నారు. తరు వాత కొండపి, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలలో ఐదు రోజులు చైతన్య రథయాత్ర కొనసాగుతుందన్నారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన అన్యాయాలు, అక్రమాలను ప్రజలకు వివరించేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చైతన్య రథయాత్ర, బస్సు యాత్ర, పల్లె నిద్ర, రచ్చబండ కార్యక్రమాలను చేపట్టారన్నారు. చింతల సమీపంలోని టిడ్కో గృహాల వద్ద టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు సెల్ఫీ తీసుకున్నారు. అల్లూరు గ్రామం వద్ద చైతన్య రథయాత్రకు కొత్తపట్నం మండల నాయకులు, కొత్తపట్నం గ్రామం వద్ద చైతన్య రథయాత్రకు టిడిపి మండల నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి, చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు పులివర్తి నాని, ఎమ్మెల్సీ బి. చెంగలరాయుడు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, శాసనాల వీరబ్రహ్మం, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి రాష్ట్ర నాయకులు నాయకులు నరసింహ యాదవ్, గాలి భానుప్రకాష్, బిఎన్.దొరబాబు, హేమలత, వై.పాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, డాక్టర్ మన్నె రవీంద్ర, మంత్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ - ఉత్సాహంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

యోగాసనాలు వేస్తున్న కలెక్టర్, ఎంపీ

మేయర్, ఎంపీ, కలెక్టర్‌కు మెమెంటోలు అందజేస్తున్న ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శారీరక, మానసిక ఆరోగ్యానికి, ప్రశాంత జీవనానికి యోగాభ్యాసం అత్యుత్తము మార్గమని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్య సహకారంతో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఎస్‌పి మలికా గర్గ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆయన పాల్గొన్నారు. గురువుల సూచనలను అనుసరిస్తూ వీరు యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన నేటి ఆధునిక సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, యోగా సాధన ద్వారా సాధించవచ్చని తెలిపారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక దినచర్యగా మారాలని సూచించారు. సమతుల ఆహారం, యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఏకాగ్రత పెరగడానికి యోగా సాధన ఉత్తమ మార్గమని చెప్పారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వారసత్వంగా వచ్చిన యోగాభ్యాసనాలను ప్రతి గడపకూ చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు యోగా సాధన చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం వారి చేతుల్లోనే ఉందని, యోగాతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. తాను కూడా యోగా నేర్చుకున్నానని ఆమె వివరించారు. అనంతరం యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగాసనాలు సాధన చేశారు. కార్యక్రమంలో డిపిఒ జివి నారాయణ రెడ్డి, డిటిసి ఆర్.సుశీల, డిప్యూటీ కలెక్టర్ నారదముని, ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మజాతి, సీనియర్ మెడికల్ అధికారులు భ్రమరాంబ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ అనపర్తి శ్రీనివాస్, ఉపాస్ వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ పోకూరి శ్రీనివాస్, డాక్టర్ ఉప్పలపాటి శ్రీని వాసులు, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ గోను గుంట్ల శ్రీనివాస్, డాక్టర్ పవన్, ఆయు ర్వేద వైద్యులు శ్రీలక్ష్మి, పలువురు అధి కారులు, ట్రిపుల్ ఐటి, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.